VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. 203

విశాలాంధ్ర

చందావివరాలు
నెలకు రు. 4_62 2_00
3 నెలలకు 13_80 15_00
6 నెలలకు 27_[illegible] 30_00
సంవత్సరమునకు 55_40 60_00
దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 23 సంచిక 11 | విజయవాడ 7-4-73 శనివారం | 6 పేజీలు 15 పైసలు

704104

ప్రావిడెంటు ఫండు బకాయిలు రు. 22.16 కోట్లకు పెరుగుదల

కొచ్చిన్, ఏప్రిల్ 6

దేశం మొత్తంమీద ప్రావిడెంటు ఫండు బకాయిలు యిప్పటికి రు 22.16 కోట్లు వున్నాయి.

2300 మంది పారిశ్రామిక వేత్తలున్న కేరళలో యీ బకాయిలు రు. 4.5 లక్షలున్నాయని ప్రాంతీయ ప్రావిడెంటు కమిషనర్ శ్రీ హేమచంద్రరావు నేడు యిక్కడ పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్ర సమైక్యతా పరిరక్షణపట్ల కేంద్రం ఆసక్తి

తెలంగాణా ప్రాంతీయకమిటీ అధ్యక్షులు శ్రీ రాజమల్లు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణపట్ల కేంద్ర నాయకత్వం పూర్తి ఆసక్తి కనబరుస్తున్నదని తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఛైర్మన్ శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ విలేకరులతో అన్నారు.

సమైక్యతా పరిరక్షణపట్ల ఉభయ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం కావటానికి సమైక్యతా రక్షణపట్ల కేంద్ర నాయకత్వం ఆసక్తి కనబరుస్తున్నదని అయన చెప్పారు.

నేరాల క్రియతి గాంధీ తదితర కేంద్ర నాయకులతో చర్చించి తిరిగి రాజమల్లు నిన్నటి ఢిల్లీనుండి హైదరాబాద్ వచ్చారు.

అంతకు కేంద్ర నాయకులు తమ అభిప్రాయాన్ని - అది ఎంత న్యాయసమ్మతంగా ఏహేతుకంగా ఉన్నప్పటికీ - రాష్ట్ర ప్రజలపై బలవంతంగా రుద్దాలని అనుకోవడం లేదని అయన వివరించారు.

ఉభయప్రాంతాల ప్రజలు, ప్రజాప్రతినిధులు విజ్ఞతాపూర్వకమైన ఆమోదం ప్రాతిపదికపైనే సమస్యకు పరిష్కారం లభించాలని కేంద్ర నాయకత్వం కోరుకుంటున్నదని ప్రజాతంత్ర వ్యవస్థలో జరగవలసిన పద్ధతి అదేనని అయన అన్నారు.

ఉద్రిక్తతలు తగ్గిపోతున్న దృష్ట్యానూ, ప్రజాభిప్రాయ మార్పు పరిస్థితి నెలకొంటున్న దృష్ట్యానూ కలసి వుండడమే శ్రేయస్కరమని ఉభయప్రాంత ప్రజలు గుర్తించగలరన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

ప్రాణనష్ట క్షతులు తమ పంపకపు దిక్కు ప్రయోజనాలకోసం వృద్ధింపచేసిన ఊహాత్మక విభేదాలను ఉభయ ప్రాంత ప్రజలు విస్మరిస్తారన్న ఆశాభావాన్ని అయన వెల్లడించారు.

తాను ఢిల్లీలో అధ్యక్షులు నివాసంలోనూ న్యాయశాఖ ప్రముఖులతోనూ జరిపిన చర్చల వలనే సమైక్య రాష్ట్రంలోని ఉభయ ప్రాంత ప్రజల ప్రయోజనాలు సిద్ధించగల రన్న విషయం స్పష్టమైందని శ్రీ రాజమల్లు చెప్పారు.

సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి రాజధాని, పాలన వ్యవస్థను దూరంచేసుకోవలసి వున్నదని, అందులో ఆ ప్రాంతం, ఈ ప్రాంతం అనే విభేదాలకు తావుండరాదని అన్నారు.

వివిధ జాతులకు చెందినవారు, భాషకు చెందినవారు ఒకే దేశంలో ఐక్యంగా వుంటుండగా, ఒకే భాషాసంస్కృతులకు చెందినవారు మధ్య వేర్పాటుకు సంకల్పించి, ఉన్నారనకు సంకల్పించి తేడాలున్నాయని ఎలా చెప్పగలరో నాకు బోధపడటంలేదు అని అయన అన్నారు. అలా చూచినట్లయితే నొక విషయం చెప్పదల్చుకున్నాను. అలాంటి విభేదాలు ప్రాంతాల మధ్యనేకాదు జిల్లా జిల్లాకు, గ్రామ గ్రామానికీ ఉన్నాయి.

ఒకే ప్రాంతంలోని "అగ్రవర్ణ" ప్రజల ఉద్యోగాలకూ, దళితవర్గ ప్రజల ఉద్యోగాలకూ మధ్య లేదా ఉంటుంది, విద్య, తదితర రంగాలకు సంబంధించినన్ను ఆ సమానతలు అవకాశాలే అందుకు కారణం అని శ్రీ రాజమల్లు అన్నారు.

ఎలాంటి ఆవేశకావేషాలకు తావివ్వకుండా, ఇలాంటి అంగాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, పరిస్థితికి అనుగుణంగా ప్రవర్తించవలసిందిగా ప్రజలందరూ, ముఖ్యంగా నేతాని వర్గానికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నానని అయన అన్నారు.

కొనసాగుతున్న బంగ్లాదేశ్ శరణార్థుల లెవీ

అమృతసర్, ఏప్రిల్ 6

బంగ్లాదేశ్ లెవీ ఏప్రిల్ 1 తేదీ అంతమైనప్పటికీ, అమృతసర్ జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో ఇంకా లెవీని వసూలు చేయడం కొనసాగిస్తూనే వున్నారు.

ఈ జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లోకూడా ఇన్లాండ్ లెటర్లను 20 పైసలకు అమ్ముతున్నారు. ఇదేమిన్యాయమన్నామని అంటే 15 పైసల ఇన్లాండ్ లెటర్లు యింకా మాకు వచ్చనూలేదు వేరా 5 పైసల శరణార్థుల పాంపువున్న ఇన్లాండ్ లెటర్లను 15 పైసలకే అమ్మాలని అధికారులు వసూలుచేయడం అని రసాలా అధికారులు వసూలుచేసి అమ్తున్నారు.

తమిళనాడుకు అదనంగా విద్యుత్ సరఫరా

కేరళ నుంచి

తిరువనంతపురం, ఏప్రిల్ 6

కేరళ ప్రభుత్వం నిన్నటినుంచి మరో 50 వేల యూనిట్ విద్యుత్‌ను అదనంగా తమిళనాడుకు సరఫరాచేయడం ప్రారంభించిందని నేడిక్కడ అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఈనెలమొత్తం ఏప్రిల్ 15నుండి కేరళ ప్రతిరోజూ 3 లక్షల యూనిట్ల విద్యుత్‌ను తమిళనాడుకు సరఫరా చేస్తున్నది. దీనికి తోడుగా నిన్నటినుండిమరో 50 వేలయూనిట్లు సరఫరా చేయడం ప్రారంభించింది.

ఇటీవల ఉభయ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందంప్రకారం కేరళ తమిళనాడుకు 140 రోజులపాటు విద్యుత్ సరఫరా కొనసాగిస్తుంది.

మరో ఒప్పందం మేరకు, కేరళ ప్రభుత్వం పుడుచ్చేరికి ప్రతిరోజూ 50 వేల యూనిట్ల విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నదని ఆ ప్రతినిధి తెలిపారు.

టుమీ-38

తెలుగుసీమ క్రొవ్వెలుగులు
మనవిద్యార్థులు యువకులు
పొరపాటున వేర్పాటుకు
మొగ్గినట్టి అమాయకులు
విజ్ఞం తెలిసి కళ్ళు తెరిస్తే
నవయుగం నాదికులు
సమాదికాక తప్పదులే
అభివృద్ధి నిరోధకులు

పారిశ్రామిక అభివృద్ధిమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో చర్చలు జరుపుతున్న హాలెండ్ వాణిజ్యమంత్రి ఎడి వర్డ్ నాజ్ దార్

వ్యాగన్ల ఎగుమతి పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1971-72 లో వ్యాగన్ల ఎగుమతి బాగా పెరిగింది.

1970-71 లో వీటి ఎగుమతి 483 కాగా 1971-72 లో 691 కి పెరిగింది. 1969-70 లో వీటి ఎగుమతి 24 మాత్రమేనని వేదు లోక్‌సభలో వాణిజ్య సహాయ మంత్రి తెలియజేసింది.

సిక్కింలో ప్రజా ఉద్యమాల అణచివేతకు సి.ఆర్.పి.

లోక్‌సభలో యస్. యం. బెనర్జీ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

సిక్కింలోని ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచి వేసేందుకు మన సైన్యాలకి, సి. ఆర్. పి. కి అనుమతి యివ్వకూడదని వేదు లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్. యం బెనర్జీ అన్నాడు.

తమ కిష్టమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవటానికి హక్కు సిక్కిం ప్రజలకు వున్నదని అక్కడికి రెండు బెటాలియన్ల సి.ఆర్.పి.ని పంపడం అభ్యంతరకరమని శ్రీనవర్ గుప్త (సోషలిస్టుపార్టీ) అన్నారు.

ప్రభుత్వానికి ధిల్లాన్ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

సిక్కింకు భారత సైన్యాలను పంపిన విషయంపై సభలో ఒక ప్రకటన చేయాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ ధిల్లాన్ నేడు ప్రభుత్వాన్ని ఆదేశించాడు.

ఈ విషయంపై సావకాశ తీర్మానాన్ని సమర్పించటానికి స్పీకర్ అనుమతిని తిరస్కరించాడు.

మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బసు సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించటానికి అనుమతిని కోరుతూ, "సిక్కిం ప్రజల ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచివేయటానికి మన సైనికులను, సి.ఆర్.పి.ని పంపటానికి మనం అనుమతించరాదని అన్నాడు.

రామమూర్తి వ్యాఖ్య

మద్రాసు, ఏప్రిల్ 6

సిక్కింలోని 'ఫ్యూడర్' వారికి ప్రభుత్వాన్ని రక్షించాల్సిన అగత్యం మనకులేదని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ వి. రామమూర్తి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపాడు.

అక్కడికి భారత ప్రభుత్వం సి.ఆర్.పి.ని పంపటంలాంటి అంతర్గతమైన విషయమని అయన అన్నాడు.

ఐయిటి దూరకుడు మండి సిక్కింను స్వతంత్రదేశ మనడ్డేయాం కాని దాని అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవలసిందని అయన అన్నాడు.

సిక్కింలో భారత సైన్యాల అజమాయిషి

గాంగటక్, ఏప్రిల్ 6

సిక్కింలో శాంతిభద్రతలను పునరుద్ధరించే కార్యక్రమాన్ని భారత సైనికులు అప్పగించారు. సిక్కిం ప్రజల్ప్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన ప్రాంతాలలో రంగోపూలి, రేనాక్ పోలీసుస్టేషనును గత్యంతరి భారత సైనికులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

భారత సైనికులు అయా ప్రాంతాలలో శాంతి భద్రతలను నెలకొల్పారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. సింగ్‌టమ్ తదితర ప్రాంతాలలో పరిస్థితి అదుపులోకి వచ్చేందుకు సిక్కిం ప్రభుత్వ సైన్యాలు ఆయా ప్రాంతాలకు తరలి వెళుతున్నాయని తెలుస్తున్నది.

సంయుక్త కార్యాచరణ కమిటి విజ్ఞప్తి

సిక్కింలో "అసాధారణ పరిస్థితులు" వ్యాప్తి చెందుతూనే వున్నాయని కోక్కం చేసుకోవలసిందిగా సిక్కిం తాత్కాలిక కాంగ్రెసు, జనతా కాంగ్రెస్ సంయుక్త కార్యాచరణ కమిటి భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సిక్కింలో వారాంటో క్షీణిస్తున్న శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించి సంయుక్త కార్యాచరణ కమిటీ ఢిల్లీకి వెళ్ళగా సంపింది. ఏప్యాల్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకాన్ని కోల్పోయారని తెలిసింది.

సిక్కిం జనతా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. కె రాయ్ ప్రత్యేకంగా ప్రధానికి ఒక టెలిగ్రామ్ పంపారు.

శాంతియుత పునర్నిర్మాణానికి రక్షణకల్పించవలసిందిగా అయన ప్రధానిని కోరారు.

మంచినీటి కొరత నివారణకై జిల్లా కలెక్టర్లకు ఆదేశం

గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 6

మంచినీటి కొరతను ఎదుర్కొనటానికి ప్రైవేటు ఇరిగేషన్ బావుల నీటిని వినియోగించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

కరువు నివారణ కార్యక్రమం క్రింద కొత్త బావుల త్రవ్వకాలని, పాతబావులను లోతు చేయాలని కలెక్టర్లకు తెలిపామని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ అన్నారు.

అత్యావసర ఋణాలద్వారా త్రవ్విన బావి నీటిని, గ్రామస్థుల అవసరాల నిమిత్తం వాడుకోవలసిందిగా సూచన, బావి యజమానిపై వదిలే అధికారం జిల్లా కలెక్టర్లకు యివ్వబడిందని అయన అన్నారు.

నీటి లభించే యితర వనరులు లేనటువంటి ప్రాంతాల్లో నీటిని లారీలద్వారా, టాంకర్లద్వారా సప్లయి చేసే అధికారాలూ కలెక్టర్లకి కల్పించినట్లు అయన తెలిపారు.

ఎండాయిల్ బావుల్లో, అగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లు నడిపే 61 రిగుల పొంది, రాష్ట్రమంతటా బావుల త్రవ్వకానికి వాటిని వినియోగించాలని ఆలోచిస్తున్నారు. మొత్తం 1100 బోర్ బావుల త్రవ్వకం జరిగిందని అయన అన్నారు.

పి. ఆర్. పి. బెటాలియన్ల ఉపసంహరణ

హైదరాబాద్, ఏప్రిల్ 6

రాష్ట్రం నుండి నేడు రెండు పి. ఆర్. పి. బెటాలియన్ల ఉపసంహరణ జరుగుతున్నదనీ, మరో మూడు బెటాలియన్లు వచ్చే నెల రోజులలో ఉపసంహరింపబడుతాయని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. పి. శరీన్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ఒక బెటాలియన్ సరిహద్దు రక్షణ దళంతో పాటు ఒక పి. ఆర్. పి. బెటాలియన్‌ను నెలరోజుల క్రితమే రాష్ట్రం నుండి వెనక్కు తరిగిందని అయన అన్నారు.

ఈ విధంగా ఐదవది రాష్ట్రం నుండి తరలించిన బెటాలియన్‌లో మొత్తం ఏడు బెటాలియన్లను తిరిగి పంపడం జరిగింది.

విద్యుత్ కోత

హైదరాబాద్, ఏప్రిల్ 6

జంటనగరాల పౌరులు విద్యార్థులు విద్యుచ్ఛక్తి సమస్యను తగ్గించటానికిగాను విద్యుత్ సప్లయి నిలిపివేత ఉదయం ఆరు గంటల నుండి పది గంటల వరకు, సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వుంటుందని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నేడిక్కడ అన్నారు.

పగలు విద్యుత్ సప్లయి నిలిపివేత వంతుల వారీగా వరుసగా రెండు గంటల పాటు వుంటుందని అయన అన్నారు.

పీ పానీ రు పదిరూపాయలు

వరంగల్, ఏప్రిల్ 6

వరంగల్ తుమ్మపట్ల గ్రామాలలో గల త్రవ్వకాలు కొందరు వరంగల్‌కు బండ్లమీద నీరు చేరవేసి తరిస్తున్నారు.

వరంగల్‌కు నీరు సప్లయిచేసే దర్మసాగరం చెరువు మండి నీరు సప్లయి బంద్ అయినందువల్ల వరంగల్ పట్టణంలో తీవ్ర నీటిసమస్య ఏర్పడింది. ప్రభుత్వం పట్టణంలో ఎన్నుబుచేసిన రిగ్గు బావులు మండి వరిగా నీరు సప్లయి జరగటంలేదు. నీటివద్ద పర్లాంగులు కొంచె దూరం వరకు కుండలు "క్యూ" కనిపిస్తుంది. పట్టణంలో నీటి పద్దతిని గమనించగా కొకి తీసుకున్నచో ఒక బండి నీరు పది రూపాయలకు అమ్మకం చేయడం ద్వారా చూడ. వర్షాభావానికి గురైన గ్రామ ప్రజానీకానికి యిదేమి అంత కష్టం గమ్యంకలంలేదు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం సమస్య

వి. కె. రావు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనంపై నరసింహం కమిటీ చేసిన సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు నేడు యిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ఈ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే సమస్య, ధరల నియంత్రణ మార్కెటింగు వచ్చే రోజులైన, అక్టోబరు నెలలో గాని, నవంబరు మొదటి వారంలో గాని తప్పనిసరి అని అయన అన్నారు.

ఆహారధాన్యాల టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే సమస్యపై శ్రీ నరసింహం కమిటి ఇటీవలే నివేదిక సమర్పించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ బద్దం ఎల్లారెడ్డికి తామ్రపత్రం అందజేత

కరీంనగర్, ఏప్రిల్ 6

స్వాతంత్ర్య పోరాట కాలంలో అనేక త్యాగాలు చేసినందుకుగాను ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శాసన సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డికి ప్రభుత్వం తరఫున తామ్రపత్రాన్ని అందజేశారు. నిన్న సాయంత్రం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో రెవెన్యూ బోర్డు ప్రధాన సభ్యులు శ్రీ వి. కృష్ణస్వామి శ్రీ ఎల్లారెడ్డికి తామ్రపత్రాన్ని అందజేసి సత్కరించారు. భారత పౌర యుద్ధంలో పేరెక్కిన గ్రామ శ్రీ హిదీప్ షరీఫ్ సర్పంచ్‌ను ఈ సభలో నే సమాకరించారు. ఈ సభలో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ అధ్యక్షులు తదితరులు కూడా పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకలు పునరుద్ధరణ

విజయవాడ, ఏప్రిల్ 6

ఈనెల 7 వ తేదీనుండి తిరిగి ప్రకటించిన రకాలు ఈ క్రింది ప్యాసెంజరుబండ్లు నడుపు బడతాయని నేడు యిక్కడ రైల్వే అధికారులు ప్రకటించారు

గుంటూరు-నంద్యాల ప్యాసెంజరు, గుంటూరు నుండి బయలుదేరి నంద్యాల చేరుకుంటుంది

నంద్యాల-గుంటూరు ప్యాసెంజరు, నంద్యాల నుండి బయలుదేరి గుంటూరుచేరుకుంటుంది.

తాడేపల్లిగూడెం-కాకినాడ ప్యాసెంజరు తాడేపల్లి గూడెంనుండి బయలుదేరి కాకినాడ చేరుకుంటుంది.

కాకినాడ-తాడేపల్లిగూడెం ప్యాసెంజరు కాకినాడనుండి బయలుదేరి తాడేపల్లి గూడెం చేరుకుంటుంది.

కాంగ్రెస్ సోషలిస్టుపోరును రద్దు చేయబోవటంలేదు

శ్రీ అర్జున్ అరోరా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

కొన్ని పత్రికలలో వచ్చినట్లుగా కాంగ్రెస్ సోషలిస్టు పోరును రద్దు చేయబోవటంలేదని కాంగ్రెస్ సోషలిస్టు పోరం అధ్యక్షులు శ్రీ అర్జున్ అరోరా నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ సోషలిస్టు పోరును రద్దు చేయమన్నట్లు అభిప్రాయాలు వెలిబుచ్చిన వారికి, ఆ అభిప్రాయాలను వెల్లడించే అధికారం లేదని అయన అన్నారు

ఇటువంటి అభిప్రాయాలను వెల్లడించిన పోరం సభ్యులను అయన తీవ్రంగా విమర్శించారు. గతంలో ఒక టిప్పర్టికి వోజరిన కొంతమంది మిత్రులకు ఇటువంటి విన్యాసాలు చేసే హక్కులేదని శ్రీ అరోరా ప్రకటించారు.

సోషలిస్టు కార్యక్రమాలు పత్రికా అమలుకు దీక్షతో పనిచేసే వేలాదిమంది నిజాయితీగల కాంగ్రెస్‌వాదులు కాంగ్రెస్ సోషలిస్టుపోరంలో వున్నారు అనేక సంక్షోభాలు తట్టుకొని నిలబడ్డ కాంగ్రెసు సోషలిస్టు పోరంనుండి కొంతమంది భక్రాణాలు అయినకు వెళ్ళిపోవచ్చు అని అయన అన్నారు.

ఇప్పుడున్న కాంగ్రెస్, సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం కృషిచేయగలదని వాదించటం పూర్తిగా పొరపాటు, నిండి శాటిలో వుండవలసిన అనేకమంది కాంగ్రెస్‌లో చోటు సంపాదించుకున్నారు. ఇటువంటివారంతా కాంగ్రెసు సోషలిస్టు పోరం కార్యక్రమాలకు లేక పోతే పార్టీ కార్యక్రమాలకు ప్రోత్సహిస్తారు. వీరిని బహిష్కరం చేయటాన్ని యింకా కొనసాగించాలి పార్టీలో అంతరిక పోరాటం ఒక రాజకీయ కార్యక్రమంగా సాగించాలి అది కొనసాగి తీరుతుంది అని అయన తెలిపారు.

నెహ్రూ పోరం వేసుకగల కాంగ్రెసువాదులను అయన తీవ్రంగా విమర్శించారు.

నెహ్రూ పోరంలోని వారు కమ్యూనిస్టు వ్యతిరేక, సోషియలిస్టు వ్యతిరేక ధోరణిలో వుండటం అందరికీ తెలిసిందే. 1969-70 సంవత్సరాలలో శ్రీమతి ఇందిరాగాంధి మెజారిటీ ప్రభుత్వం, పార్టి మధ్యలో కమ్యూనిస్టు పార్టీల సహకారంతో నిలబడిన విషయం తెలిసిందే అని అయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ సోషలిస్టుపోరంను రద్దుచేసేందుకు ఎటువంటి ప్రకటనా చేయలేదని శ్రీ పరిపాల్‌కపూర్, శ్రీ శిశిర్‌దత్తా చేసిన ప్రకటన ప్రస్తావిస్తూ శ్రీ అరోరా ఇలా అన్నారు "కాంగ్రెస్ సోషలిస్టుపోరం కన్వీనర్లలో శ్రీ పరిపాల్‌కపూర్ ఒకరు. పోరం ఉపాధ్యక్షులలో శ్రీ శిశిర్‌దత్తా ఒకరుకొంతమంది వ్యక్తులు వారిచుట్టూ వాగ్వివాదాలు సృష్టించటానికి కాంగ్రెస్ సోషలిస్టు పోరంను రద్దుచేస్తామని చెప్పి అరిచారు లేదు."

మహత్తరకూటమి కుట్రయే ప్రత్యేకాంధ్ర ఆందోళన

విజయవాడ సభలో శ్రీ మండలి కృష్ణారావు విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఏప్రిల్ 5

గత ఎన్నికల్లో పూర్తిగా ఓటమి చెందిన మహత్తర కూటమి ఎన్నికల ద్వారా ఇక గెలవలేమని తెలుసుకొని, వేర్పాటుఉద్యమం లాంటి ఆందోళనను పూనుకుంటున్నాయని, పేద ప్రజలు ముందుకువచ్చి యీ అభివృద్ధి నిరోధక కూటమిని ప్రతిఘటించాలని నెట్ రాత్రి ఆంధ్ర కేసరి కళాశాలలో జరిగిన శ్రీ జగజీవన్ రామ్ 65 వ జన్మదినోత్సవ సభలో ప్రసంగిస్తూ మాజీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ఉద్ఘాటించారు.

సభకు శాసనసభ్యులు శ్రీమతి పరోటిపి అధ్యక్షత వహించారు.

పరా ప్రాంతాలకు చెందిన కాంగ్రెసు నాయకులు శ్రీ పి. రామకృష్ణారావు నాయుడు పత్రికలను వేదికపైకి ఆహ్వానించారు.

శ్రీ యం.వి. కృష్ణారావు సభను ప్రారంభిస్తూ, శ్రీ జగజీవన్ రామ్ కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నప్పుడే ప్రగతిశీల శక్తులకు అండగా నిలబడినవారని ఎదుర్కొనడం ప్రారంభమైందని ఈనాడు అపోహలు ఇంకా కొనసాగుతూ వుంటాయి అన్నారు.

దేశంలో మాటికలేనివాళ్ళు ఒకప్పుడు, కోటీశ్వరులు మరొకప్పుడు వున్నంతకాలం దేశం ముందుకుపోదని, పోషణం స్థానం కలగ వ్యవస్థాపనే అన్నారు

భూసంస్కరణలు, పట్టణ ఆస్తుల పరిమితిలాంటి ప్రగతిశీల చర్యలను అభివృద్ధినిరోధకులు అడ్డుకొంటున్నారని, పేద ప్రజలు వారిని ఒకసారి కనిపెట్టి వుండాలని హెచ్చరించారు

భూసంస్కరణల చట్టాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ తిమ్మారెడ్డిలాంటి పెద్దలు పన్నిన వన్నాగాలు వమ్ముయిపోయాక తమవారి, పట్టణ ఆస్తులపై పరిమితి విధించకుండా అడుగుతున్న ప్రయత్నాలు దృష్ట్యా వేర్పాటు ఉద్యమాన్ని లేవనెత్తారని అయన అన్నారు.

ఇటు ఆంధ్ర పాంతంలోను, అటు అస్సాంలో, ఒరిస్సాలోకూడా ఈ అభివృద్ధి నిరోధకులు అలాంటివి, ఆందోళనలను రెచ్చగొట్టిండుకు పూనుకొన్నారు. మార్క్సిస్టు సమస్యను ఆధారం చేసుకునిఆందోళనకు పూనుకొన్నారు.

గతంలో 16 ఏండ్లలో ఆంధ్రప్రాంతానికి చెందిన శ్రీయుతులు శ్రీ సంజీవయ్య, సంతానరెడ్డి, బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ఒప్పందం అమలు సరిగ్గా జరగకపోవటం కొన్ని లోపాలు జరిగినమాట వాస్తవం.

ఆ లోపాలను సరిదిద్దుకోవాల్సినవైతే దాన్ని మనపై వుంది.

ముల్కీ సమస్య ఈ రోజు కొత్తగా వచ్చిందిగాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి నప్పటినుండి వున్నది. 1956 లో ఒకసారి, 69 లో మరొకసారి ఈ సమస్యపై వచ్చిన వివాదంలో కూడా మనం సమైక్యతకే నిలబడినాం. ఈ రోజు సమైక్యతకే నిలబడి తీరుతాము అన్నారు.

ఒకవేళ వేర్పాటు వాదులు కోరుతున్న ప్రత్యేకాంధ్ర వస్తే జరిగేదేమిటి? తెలంగాణావున్న పేదలమందరమ్మోగుణమనేస్తు వస్తే, వారిని మరం భరించాల్సి వస్తుంది. అందరకన్న 5, 6 సంవత్సరాలమక ఉద్యోగావకాశాలు లేకుండా పోతాయి.

హైదరాబాద్‌లో వున్న 5, 6 లక్షల మంది ఆంధ్రుల సంగతి ఎమిటి? వారిని రెండవ శ్రేణిపౌరుల క్రింద చదవ వేయ వచ్చు అని ప్రశ్నించారు.

అంతేగాదు. శ్రీశైలం ఒడంబడిక ప్రకారం రాయలసీమలో రాజధాని పెట్టాలని, కాదు. విశాఖపట్నంలో రాజధాని పెట్టాలని తగవాదాలు వచ్చి తీరుతాయని, కొత్తగా దాదాపు కనీసం రు. 100 కోట్లు వ్యయం అవుతుందని, అందువల్ల సమస్యలేని సామాన్య ప్రజలు, బాధపడేవిధంగా వస్తుందని మాత్రమేనని అన్నారు.

వేర్పాటు ఉద్యమంద్వారా సాధ్యమనుకోవటం పొరపాటుకోవేందుకు వచ్చిన వర్గాలు ప్రాంతిందామని అయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దేశంలో కొత్త దారుల వర్గం తయారైంది. వారు

(మిగతా 5 వ పేజీలో)

బంగ్లాదేశ్ నాయకులతో చర్చలు సంతృప్తికరం

శ్రీ హక్సర్ వివరణ

ఢాకా, ఏప్రిల్ 6

భారత ఉపఖండం సమస్యలపైన భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య ఖచ్చితమైన అవగాహన ఏర్పడడానికి 5 రోజులనాలు తాను బంగ్లాదేశ్ నాయకులతో జరిపిన చర్చలు చాలా దోహదకారిగా వున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సర్ నేడు అన్నారు.

ఢాకాకు తిరిగి వెళ్ళే ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ హక్సర్ యీ వ్యక్తులు అవగాహనలోనే కొన్ని యి అయిన అన్నారు బంగ్లాదేశ్ నాయకులతో తాను ఏ అంశాలపై చర్చలు జరిపింది చెప్పడానికి కాదని విలేకరులు వివరించారు. "మొదటిసారి ఈ చర్చలను గురించి ప్రధానికి నివేదించవలసిన పద్ధతి" అని అయన అన్నారు.

షేక్ ముజిబుర్ రహమాన్‌కు శ్రీమతి ఇందిరా గాంధీ రాసిన లేఖను శ్రీ హక్సర్ సోమవారం నాడు ముజిబుకు అందజేశారు. "ఆ లేఖకు ముజిబ్ రాసిన సమాధానాన్ని యిప్పుడు తీసుకువెళుతున్నాను." అన్న ప్రశ్నకు శ్రీ హక్సర్ సమాధానం చెప్పు నిరాకరించారు.

దీనిపై పత్రికా విలేకరులు ఒత్తిడి చేయగా, నేను ఎటువంటి సమాధానమూ చెప్పను దీనికి సమాధానం సమాధానం ఆశించడం భావ్యం కాదు అని అయన అన్నారు.

ఉభయపక్షాలకూ సంబంధించిన విషయాలపై, ముఖ్యంగా భారత ఉపఖండంలోని శాంతికి సంబంధించిన బంగ్లా నాయకులతో చర్చలు జరిపానని శ్రీ హక్సర్ అన్నారు.

భారత ప్రభుత్వానికి, బంగ్లాదేశ్ ప్రభుత్వానికి

(5 వ పేజీ తరువాయి)

9వ తేదీ నుండి తరగతులకు హాజరు

ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి కార్యాచరణసమితి నిర్ణయం

గుంటూరు, ఏప్రిల్ 5

దాదాపు 6 నెలలుగా చేస్తున్న సమ్మె విరమించి 9వ తేదీ నుండి తరగతులకు హాజరుకావాలని ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ విద్యార్థి కార్యాచరణ సమితుల సమావేశం నేడిక్కడ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఎ. సి. హాలులో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి శ్రీ అగస్టిన్ అధ్యక్షత వహించారు. 400 మందికి పైగా హాజరయ్యారు.

విజయవాడ విద్యార్థి అయిన శ్రీ వి. టి. యం. ప్రసాద్, అయిన అనుచరులు, ఆంధ్రసేన వారు సమ్మె కొనసాగింపుకై తీవ్రంగా యత్నించారు. వాగ్యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకున్న దశలో కుర్చీలు కూడా విసురుకున్నారని తెలియవచ్చింది.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సాధించేవరకూ సమ్మె చేస్తామన్న విజయవాడ విద్యార్థుల గురించి కొందరు ప్రశ్నించారు. అయితే ఇరుపక్షాలూ సమ్మె విరమించి వసతిగృహాలలో చేరడం, విద్యార్థులకు విద్యా సంవత్సరం పోతే ప్రమాదం గురించి మరి కొందరు పేర్కొన్నారు. చివరికి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింప బడింది.

పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె విరమణ

ఆంధ్రప్రాంత పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సమావేశం సాయంత్రం 4 గంటలకు మునిసిపల్ టౌన్‌హాలులో జరిగింది.

9వ తేదీ నుండి కళాశాలకు హాజరుకావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. విద్యార్థులకు సప్లిమెంటరీ సిస్టం, స్టడీ పరిస్థితి వెంటనే ఇవ్వాలని, సెప్టెంబర్‌లో పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులపై శేషులు ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు.

సత్యనారాయణపురం కాల్పులపై విచారణ

విజయవాడ, ఏప్రిల్ 5

విజయవాడలో సత్యనారాయణపురం రైల్వే స్టేషన్‌వద్ద జనవరి 21వ తేదీన జరిగిన కాల్పులపై కృష్ణాజిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్, విజయవాడ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ అయిన శ్రీ జి. పార్థసారథిరావు విచారణ జరుపుతారు.

విజయవాడలో సబ్‌కలెక్టర్ ఆఫీసువద్ద 7వ తేదీ ఉదయం విచారణ జరుగుతుంది. ప్రత్యక్ష సాక్షులంతా హాజరై వివరాలు తెలియజేయవచ్చును.

పమైక్యవాదుల ఇళ్లపై వినుకొండ ఎస్. ఐ. దాడులు

వినుకొండ, ఏప్రిల్ 5

వినుకొండలో గతరాత్రి దాదాపు 3 గంటల సమయంలో తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. శివప్రసాద్‌ను, పార్టీ సభ్యుడు శ్రీ కె దీదార్‌ను పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

మరి కొందరు సభ్యుల ఇళ్లకు గూడా వెళ్ళి అక్కడి ఆడవారిని అవమానిస్తూ తిట్టారు.

గతనెల 18వ తేదీన ఇక్కడి సమైక్యతా సభపై దాడి చేయించిన శ్రీ పాలపయ్యే యిచ్చిన నివేదిక రిపోర్టు ఆధారంగా పైఅరెస్టులు చేశారని తెలుస్తోంది

శ్రీ శివప్రసాద్ తండ్రి మరణించిన దుఃఖంలో ఉండగా ఆ విషయం చెప్పినప్పటికీ, దొక్కా వెనుకనుండి చెప్పి నిర్బంధించాడు.

మరి కొందరి ఇళ్ళకు కూడా యస్. ఐ. ప్రభృతులు వెళ్ళి అరెస్టు చేస్తామన్నారు.

వెరుకకు మాత్రం ఒక పేర్పాటుదారిని కూడా అరెస్టు చేశారు.

కోర్టువద్ద ముగ్గురు విద్యార్థులలొంగుబాటు

నిడుబ్రోలు వాచ్‌మన్ పజీవ దహనం కేసు సందర్భంగా

నిడుబ్రోలు, ఏప్రిల్ 5

నిడుబ్రోలులో గతనవంబర్ 23 వ తేదీన బ్రాడు క్యాడిన్‌వద్ద రైల్వే స్విచ్‌మన్ వజీర దహనం జరుగగా సంబంధించి పోలీసులకు కావలసిన ముగ్గురు విద్యార్థులు నెల్లూరు కోర్టునుండి లొంగిపోయారు.

వారి బెయిలు పిటిషన్లను సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ పి. వి. లక్ష్మణరావు విచారించారు

వేర్పాటు ఆందోళన ఉధృతస్థాయిలో వున్నప్పుడు రైల్వే కాలిన్‌కు విప్పుచిట్టి స్విచ్‌మన్ అబ్బూరి రామ్మోహన్‌ను వేర్పాటువాదులు పజీవంగా దహనంచేసిన విషయం పాఠకులకు విదితమే.

లోక్ సభలో తీవ్రవాగ్యుద్ధం

న్యూఢిల్లి, ఏప్రిల్ 6

ఒక సాధారణ తీర్మానంపై ఎక్కువసేపు మాట్లాడేందుకు శ్రీ భగవత్‌ఝా ఆజాద్‌కు అవకాశ మివ్వకపోవటంతో నేడు లోక్ సభలో సివియర్ కాంగ్రెస్ సభ్యులకు, స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్‌కు మధ్య వాగ్యుద్ధం జరిగింది.

స్పీకర్ అనలంబించిన పద్ధతిపట్ల తీవ్ర ఆగ్రహం చెందిన శ్రీ ఆజాద్, "నా అభిప్రాయాలను పూర్తిగా ప్రకటించనీయకుండా స్పీకర్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే వున్నారు" అని అన్నారు.

వరిగా ప్రవర్తించమని శ్రీ ఆజాద్‌ను స్పీకర్ కోరగా "స్కూలులో పిల్లవాణ్ణి చూచినట్లుగా నన్ను చూడకండి" అని శ్రీ ఆజాద్ అన్నారు.

9వ షెడ్యూలులో భూసంస్కరణల చట్టం

రాష్ట్ర ప్రభుత్వం సూచన?

హైదరాబాదు, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించినట్టు తెలియవచ్చింది.

భూసంస్కరణల బిల్లును రాష్ట్ర శాసన సభ ఆమోదించిన విషయం, దానికి 1972 డిసెంబరు 31వ రాష్ట్రపతి ఆమోదము దక్కించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ చట్టాన్ని కోర్టులో సవాల్ చేయటానికి వీలులేకుండా చేయటానికి తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలని సూచించటం జరిగింది.

ఈనెల 30నుండి రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లి, ఏప్రిల్ 6

ఏప్రిల్ 30వ తేదీ నుండి రాజ్యసభ సమావేశం జరగుతుందని రాష్ట్రపతి నేడు ప్రకటించారు.

సమావేశం మే 18వరకూ జరగవచ్చునని పదిహేనుకు ప్రకటన తెలిపింది.

బాపట్ల వ్యవసాయ కళాశాల పునఃప్రారంభం

హైదరాబాదు, ఏప్రిల్ 5

బాపట్లలోని ఎన్.వి. వ్యవసాయకళాశాల, తిరుపతిలోని వెటర్నరీ పైన్సుకళాశాల తరగతులు ఏప్రిల్ 9 నుండి ప్రారంభమౌతాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ ఎం. ఎస్. భారతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

అండర్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులంతా తరగతులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నాంపెన్ సమీపాన అమెరికా విమానదాడి

నాంపెన్, ఏప్రిల్ 6

కాంబోడియా రాజధాని నాంపెన్ చుట్టూ అమెరికా బి-52 యుద్ధవిమానాలు గతరాత్రి, నేటిఉదయం పెద్దఎత్తున బాంబుదాడులు జరిపాయి.

మెకాంగ్ నదీతీరానగల దేశభక్తి దళాల రాజధాని కేంద్రంపై దాడి కత్తిమ్ కటా అను పద్ధతి చేశారు.

నాంపెన్‌కు ఇందనం తదితర అత్యవసర వస్తువులను సరఫరా చేయటానికి ప్రయత్నిస్తున్నారు.

నాంపెన్‌కు గల సన్నటి మార్గాలన్నింటిని దేశభక్తి దళాలు విచ్ఛిన్నం చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇది ఇలా వుండగా, నాంపెన్‌లో నిత్యవసరాలవర వస్తువుల నిల్వలు తగ్గిపోతున్నాయి. ఆహారధాన్యాలు, ఇందనం, విద్యుత్‌ను, నీళ్ళను పొదుపుగా వాడుకోవాలని ప్రజలను హెచ్చరించారు.

ప్రధాన స్థావరం దేశభక్తిదళాల స్వాధీనం

రాజధానినుండి దక్షిణానికివెళ్ళే జాతీయ రహదారిపైగల ప్రధానమైన సైనిక కేంద్రం దేశభక్తిదళాల వశమైందని సైనిక కమాండ్ తెలియజేసింది. గతరాత్రి ఈ స్థావరాన్ని లాన్‌వాల్ ప్రభుత్వ దళాలు వదిలి పోయాయని ప్రకటించింది.

ఎం. జి. ఆర్. చేరు. 10 లక్షల సమ్ము బకాయి

న్యూఢిల్లి, ఏప్రిల్ 6

ప్రముఖ తమిళ సినిమానటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఈ సంవత్సరం మార్చి 15 నాటికి రు. 10 లక్షలకు పైగా ప్రభుత్వానికి అదాయం పన్ను బాకీపడ్డారు.

అయితే అయన పై పన్ను ఎగవేతకు సంబంధించిన కేసులు మాత్రం లేవని, కొంత మొత్తానికి సంబంధించి అయన అపీలు చేసుకున్నారని, కొంత మొత్తం వాయిదాపై చెల్లిస్తానని సమాధానానికి తెలుపుకున్నారని అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ గణేశ్ వెయిట్ లోక్‌సభలో తెలిపారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ త్యోతిర్మయి బాసు ప్రశ్నకు సమాధానంగా పై విషయం తెలిపారు.

ఎం. ఆర్. రాధా, 7 లక్షల 77 వేలు, వి. వాకయ్య లక్ష 97 వేలు, ఇ. వి. వరోలక్ష 20 వేలు, టి. ఎస్. బాలయ్య లక్ష నాలుగువేలు అదాయం పన్ను బకాయిలు ప్రభుత్వానికి చెలించవలసి వున్నదని మంత్రి గణేష్ తెలిపారు.

పోతే హిందీ సినిమారంగంలో శ్రీ దిలీప్ కుమార్ అందరికంటె ఎక్కువ బకాయి పడ్డారని అయన చెప్పారు, శ్రీ దిలీప్‌కుమార్ 4 లక్షల 9 వేల మేరకు అదాయంపన్ను బకాయిపడ్డారు, బకాయిల విషయంపై అయన కూడా అపీల్ చేసుకున్నారు.

3 లక్షల 22 వేలమేరకు అదాయంపన్ను బకాయిపడ్డ శ్రీ ప్రదీప్‌కుమార్ దివాలాతీసి నట్లు ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు.

శ్రీ దిలీప్ కుమార్ రెండులక్షలకు పైగా అదాయంపన్ను కట్టవలసివుంది.

బారత్ సైన్యసహాయానికి సిక్కిం ప్రభుత్వ విజ్ఞప్తి

గాంగ్‌టక్, ఏప్రిల్ 5

సిక్కింలో ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా భారత సైనిక సహాయం కావాలని సిక్కిం అధికారులు భారతప్రభుత్వాన్ని నేడు కోరారు.

భారత రాజకీయ అధికారి శ్రీ కె. ఎస్. బాజ్‌పాయికి పంపిన ఒక లేఖలో సిక్కిం చోగ్యాల్ (రాజు) భారత సైన్య సహాయాన్ని కోరారు. సిక్కింలో శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడిన దృష్ట్యా అయిన పై విధంగా కోరారు.

చోగ్యాల్ విజ్ఞప్తిని సిక్కింలోని భారత అధికారి భారత ప్రభుత్వానికి తెలిపారు.

నేటి ఉదయంనుండి సిక్కింలోని కొన్ని పోలీసుస్టేషన్లను భారత పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుంటారని భావించబడుతున్నది.

సిక్కిం ఆందోళనా రాజు పాలన కూలిపోయిందని వార్తలు తెలుపుతున్నాయి

జిల్లాలలో పోలీసు స్థావరాలు, అధికార కార్యాలయాలలో అధికారాన్ని ప్రజలకు వెళ్ళి పోవడంగాని లేదా ప్రజాకూటమి స్వాధీన పర్చుకోవడంగాని జరిగింది.

ఎన్నికలు, పరిపాలన సంబంధమైన సంస్కరణలకై డిమాండ్ చేస్తూ సిక్కిం జనతా కాంగ్రెస్, జాతీయ కాంగ్రెసుల ఆందోళన చేస్తున్నాయి.

అవతార్‌సింగ్‌తో చర్చలు

గాంగ్‌టక్, ఏప్రిల్ 5

సిక్కిమ్ జనతా కాంగ్రెస్, సిక్కిమ్ జాతీయ కాంగ్రెస్ సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధివర్గం విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్‌తో గంటపాటు చర్చలు జరిపింది.

సిక్కిమ్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిపై వారు చర్చలు జరిపారు.

త్వరలో నెహ్రూఫోరం, సోషలిస్టుఫోరం రద్దు!

న్యూఢిల్లి, ఏప్రిల్ 5

సోషలిస్టు ఫోరం, నెహ్రూ వర్గఫోరం అను రద్దుచేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వం ఇక్కడి అభిప్రాయపడింది.

ఇటీవల రెండు ఫోరంల మధ్య జరిగిన వివాదం వల్ల సమావేశం ఆందోళన పెల్లుడించింది. తమ ఆందోళనను ఫోరం నాయకులకు తెలపవలసిందిగా పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. డి. శర్మకు తెల్పింది.

నిరాశకు వలంబించి పార్టీ వారి విభేదాలన్నిటిని పార్లమెంటరీ పార్టీలోనే చర్చించుకోవాలని సమావేశం భావించింది. మొత్తం మీద ఫోరంల రద్దుపై నిర్ణయం జరగవలసిన. రెండు సమూహ నాయకులు స్వచ్ఛందంగానే వారిని రద్దు చేయాలనని అభిప్రాయపడి అభిప్రాయవర్గంవారు తెలిపారు.

పార్లమెంటరీ రద్దు అభిప్రాయాను శ్రీ శర్మ ఫోరం నాయకులకు ఇప్పటికే తెలిపారట.

ప్రధానితో భేటి

సోషలిస్టు ఫోరం నాయకులు కొందరు నేడు ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకొని పార్టీ విభేదాలపై తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఈ నెల 18వ తేదీన సోషలిస్టు ఫోరం కేంద్ర సారథ్య సంఘం ఇక్కడ సమావేశం జరుపుతుంది.

కపూర్ వివరణ

న్యూఢిల్లి, ఏప్రిల్ 5

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరంను రద్దుచేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చిన పిలుపు ఎలాంటి వ్యతిరేకత తెలియచేయలేదని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం కన్వీనర్‌లో ఒకరు శ్రీ పరోహిత్ కపూర్ నేడు యు. యన్. ఐ. విలేకరికి చెప్పారు.

పార్టీ బాగ్దాదు చేసిన అనేక తీవ్ర వ్యాఖ్యలపై ఒకే గొంతుకతో మాట్లాడడానికి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించేదిగా వుండే ప్రధాని సలహాను ఫోరం పాటిస్తుందని అయన స్పష్టం చేశారు.

సోషలిస్టు ఫోరం వుందా లేదా అన్నది సమస్యకాదు, మేము తీసుకొనే సమస్యలు ఎలా వుంటాయి. వ్యక్తిగత పద్ధతిలో ప్రగతికి తీర్మానాలకోసం పోరాడగలం అని అయన స్పష్టం చేశారు.

గ్రామాధికార్ల సమ్మె విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 6

వేర్పాటు ఉద్యమానికి మద్దతుగా గ్రామాధికార్లు 16 35 రోజులుగా సాగిస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విరమించారని ఆంధ్రప్రదేశ్ గ్రామాధికార్ల అసోసియేషన్ నేడు నిర్ణయించింది.

ఈ నెల 8 వ తేదీ నుండి సమ్మెలో చేరవలసిందిగా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ నేడు ఒక ప్రకటనలో గ్రామాధికార్లకు విజ్ఞప్తి చేశారు.

సహాయ నిరాకరణ ఉద్యమ కాలాన్ని డ్యూటీలో వున్నట్లుగా పరిగణించి పూర్తి వేతనాలను ఇవ్వేందుకు గవర్నరు సంతోషిస్తారని శ్రీ కె. రావు హామీ ఇచ్చినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన చెప్పారు.

అసోసియేషన్ సభ్యత్వ నిధి నేడు శ్రీ ఎ కె రావును కలుసుకొని అందించారు.

బంగ్లాదేశ్‌లో హక్కర్ చర్చలు ముగింపు

రావా, ఏప్రిల్ 5

పాకిస్తాన్ యుద్ధ కైదీల విడుదల సమస్యతో సహా ఉపఖండంలో యుద్ధానంతర సమస్య అన్నిటిని కూలంకషంగా చర్చించడం జరిగిందని శ్రీ హక్కర్‌తో చర్చల అనంతరం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమల్‌హుస్సేన్ నేడిక్కడ చెప్పారు.

శ్రీమతి గాంధీ ప్రత్యేక దూత శ్రీ హక్కర్ బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్, విదేశాంగ మంత్రితోను, ఇతర నాయకులతోను అయిదు రోజులపాటు జరిపిన చర్చలు నేడు ముగిశాయి.

పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ అన్ని విషయాలు చర్చించేందుకు సిద్ధంగా ఉందనీ అయితే సమాన హోదాలో మాదిరి సత్య స్థాయి ప్రాతిపదికలోనే చర్చలు జరగాలని డాక్టర్ కమల్‌హుస్సేన్ స్పష్టం చేశారు. పాకిస్తాన్ యుద్ధ కైదీల విడుదలతో సహా అన్ని విషయాలు ఆ ప్రాతిపదికగానే చర్చించాలని అయన అన్నారు.

ఉపఖండంలోని అన్ని సమస్యలను సమగ్రంగా పరిశీలించి నిర్దిష్టంగా హక్కర్‌తో చర్చించామని అయన తెలిపారు. చర్చల ఫలితాలను అంతకన్నా తెలపడానికి అయన తిరస్కరించారు.

చర్చలు రహస్యంగా జరిగాయని, చర్చల సరళి గురించి ఎవ్వరూ చెప్పలేదని పి. టి. ఐ. వ్రాస్తున్నది.

"మరణించిన జవాన్ల కుటుంబాలకు చేసిన మాట ఎం. ఎల్. ఎ. శ్రీ డి. సత్యనారాయణ విరాళంగా యిచ్చిన 27 ఎకరాలకు పట్టాలు అందచేస్తూ కలెక్టర్ పైవిధంగా హామీ ఇచ్చారు.

విరాళంగా ఇచ్చిన భూమిని పాడుపడి చేసుకోడానికి, రాయితీలివ్వడానికి, సంపు నెల్లు కొనుక్కోడానికి మరణించిన జవాన్ల కుటుంబాలకు అవసరమైన అన్నుల అందచేస్తామని హైదరాబాద్‌జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఇక్కడికి 30 కి.మీ. దూరంలో ఉన్న చేవెళ్ళ తాలుకాలో మహాబాద్ పేట, దౌలేశ్వరి గ్రామాలలో వారికి కలెక్టరు పట్టాలు పంపిణీ చేశారు.

చేవ్వ ఆఫీస్ పంట పండించుకోడానికి వీలుగా వారికి కడపు సహాయక విధులు కూడా కేటాయిస్తామని కలెక్టర్ ఆ సందర్భంగా తెలిపారు.

వరణించిన జవాన్ల కుటుంబాలకు ఆర్థిక సాయం

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 5

1971 డిసెంబరు భారత్-పాక్ యుద్ధంలో మరణించిన జవాన్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేయడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. వి. రామారావు హామీ యిచ్చారు.

"మరణించిన జవాన్ల కుటుంబాలకు చేసిన మాట ఎం. ఎల్. ఎ. శ్రీ డి. సత్యనారాయణ విరాళంగా యిచ్చిన 27 ఎకరాలకు పట్టాలు అందచేస్తూ కలెక్టర్ పైవిధంగా హామీ ఇచ్చారు.

విరాళంగా ఇచ్చిన భూమిని పాడుపడి చేసుకోడానికి, రాయితీలివ్వడానికి, సంపు నెల్లు కొనుక్కోడానికి మరణించిన జవాన్ల కుటుంబాలకు అవసరమైన అన్నుల అందచేస్తామని హైదరాబాద్‌జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఇక్కడికి 30 కి.మీ. దూరంలో ఉన్న చేవెళ్ళ తాలుకాలో మహాబాద్ పేట, దౌలేశ్వరి గ్రామాలలో వారికి కలెక్టరు పట్టాలు పంపిణీ చేశారు.

చేవ్వ ఆఫీస్ పంట పండించుకోడానికి వీలుగా వారికి కడపు సహాయక విధులు కూడా కేటాయిస్తామని కలెక్టర్ ఆ సందర్భంగా తెలిపారు.

వాషింగ్‌టన్‌లో థియూ వ్యతిరేక ప్రదర్శనలు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 5

దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వ అధ్యక్షుడు థియూను వ్యతిరేకంగా నేడిక్కడ పెద్దఎత్తున ప్రదర్శనలు జరిగాయి. నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో థియూ ప్రసంగిస్తుండగా క్లబ్ భవనం ఎదుట ప్రదర్శనలు జరిగాయి.

భవనం చుట్టూ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేయడం జరిగింది.

సమావేశంలో థియూ మాట్లాడుతూ తమ దేశ రక్షణకు అమెరికా సైన్యాలను తరిగి దక్షిణ వియత్నాంకు రావలసిందిగా కోరబోనని అన్నారు. అమెరికా విమాన దళ సహాయం లేకుండానే దక్షిణ వియత్నాం తన సమగ్రతను కొనసాగించగలదని, తమ పై ఎటువంటి తీవ్రమైన దాడులు జరిగినా తాము రక్షించుకోగలమని అన్నారు.

"ఘటశిల" ఉత్పత్తి పెరుగుదల

కలకత్తా, ఏప్రిల్ 6

ఇండియన్ కాపరీ కార్పొరేషన్ "ఘటశిల"ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఒక్క సంవత్సరంలోనే ఆ సంస్థ ఉత్పత్తిలో రికార్డు సాధించిందని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది

ప్రమాదకర స్థితిలో 'కాంబోడియా' లాన్‌వాల్ ఉత్తర్వు

నాంపెన్, ఏప్రిల్ 6

కాంబోడియా ప్రమాదకర పరిస్థితిలో వున్నట్లు కీలుబొమ్మ ప్రభుత్వ అధ్యక్షుడు లాన్‌వాల్ నేడొక ఉత్తర్వు జారీచేశారు.

ప్రభుత్వ రేడియో నేడీ విషయాన్ని ప్రకటించింది.

బంగ్లాదేశ్‌లో హక్కర్ చర్చలు ముగింపు

రావా, ఏప్రిల్ 5

పాకిస్తాన్ యుద్ధ కైదీల విడుదల సమస్యతో సహా ఉపఖండంలో యుద్ధానంతర సమస్య అన్నిటిని కూలంకషంగా చర్చించడం జరిగిందని శ్రీ హక్కర్‌తో చర్చల అనంతరం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమల్‌హుస్సేన్ నేడిక్కడ చెప్పారు.

శ్రీమతి గాంధీ ప్రత్యేక దూత శ్రీ హక్కర్ బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్, విదేశాంగ మంత్రితోను, ఇతర నాయకులతోను అయిదు రోజులపాటు జరిపిన చర్చలు నేడు ముగిశాయి.

పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ అన్ని విషయాలు చర్చించేందుకు సిద్ధంగా ఉందనీ అయితే సమాన హోదాలో మాదిరి సత్య స్థాయి ప్రాతిపదికలోనే చర్చలు జరగాలని డాక్టర్ కమల్‌హుస్సేన్ స్పష్టం చేశారు. పాకిస్తాన్ యుద్ధ కైదీల విడుదలతో సహా అన్ని విషయాలు ఆ ప్రాతిపదికగానే చర్చించాలని అయన అన్నారు.

ఉపఖండంలోని అన్ని సమస్యలను సమగ్రంగా జరిపిన చర్చలు నిర్దిష్టంగా హక్కర్‌తో చర్చించామని అయన తెలిపారు. చర్చల ఫలితాలను అంతకన్నా తెలపడానికి అయన తిరస్కరించారు.

చర్చలు రహస్యంగా జరిగాయని, చర్చల సరళి గురించి ఎవ్వరూ చెప్పలేదని పి. టి. ఐ. వ్రాస్తున్నది.

"మరణించిన జవాన్ల కుటుంబాలకు చేసిన మాట ఎం. ఎల్. ఎ. శ్రీ డి. సత్యనారాయణ విరాళంగా యిచ్చిన 27 ఎకరాలకు పట్టాలు అందచేస్తూ కలెక్టర్ పైవిధంగా హామీ ఇచ్చారు.

విరాళంగా ఇచ్చిన భూమిని పాడుపడి చేసుకోడానికి, రాయితీలివ్వడానికి, సంపు నెల్లు కొనుక్కోడానికి మరణించిన జవాన్ల కుటుంబాలకు అవసరమైన అన్నుల అందచేస్తామని హైదరాబాద్‌జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఇక్కడికి 30 కి.మీ. దూరంలో ఉన్న చేవెళ్ళ తాలుకాలో మహాబాద్ పేట, దౌలేశ్వరి గ్రామాలలో వారికి కలెక్టరు పట్టాలు పంపిణీ చేశారు.

చేవ్వ ఆఫీస్ పంట పండించుకోడానికి వీలుగా వారికి కడపు సహాయక విధులు కూడా కేటాయిస్తామని కలెక్టర్ ఆ సందర్భంగా తెలిపారు.

ప్రపంచ శాంతి మహాసభ చర్చనీయాంశాలు

శ్రీ రమేష్‌చంద్ర వివరణ

న్యూఢిల్లి, ఏప్రిల్ 5

అక్టోబర్ 2 నుండి మాస్కోలో ప్రారంభంకానున్న ప్రపంచశాంతి మహాసభ పాకిస్తాన్, ఇరాన్‌కు అమిరికా అయుధాలు పునరుద్ధరించినందువల్ల భారత ఉపఖండంలో శాంతికి ఏర్పడిన ప్రమాదాలను చర్చించుతుంది.

ప్రపంచ శాంతిసంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర నేడిక్కడ ఈ విషయాన్ని పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

మహాసభ వివరాలను ఇటీవల అంతర్జాతీయ సమావేశపు సంకలం చర్చించిందనీ యీ సమావేశానికి 80 దేశాలనుండి 40 అంతర్జాతీయ, 81 జాతీయ సంస్థల నుండి ప్రతినిధులు హాజరయ్యారని శ్రీ రమేష్ చంద్ర చెప్పారు.

ఈ సమావేశానికి భారత ప్రతినిధులు, అరబ్‌లీగు ప్రతినిధులు హాజరయ్యారని అయన చెప్పారు.

ప్రపంచ వ్యాపితంగా శాంతి ఉద్యమం వల్ల శ్రద్ధ చూపించే అనేక సంస్థల అధ్యక్షులు సంయుక్తంగా జరిగే యీ మహాసభ తుది కృతా కేంద్రాలను కొంగిగించడం ఇందోచైనాలో శాంతిస్థాపనం, నిరాయుధీకరణ, సామాన్యజీవితుల క్షేమం తదితర విషయాలను చర్చించుతుందని అయన చెప్పారు.

ఆసియా శాంతి మహాసభ

మే 28 నుండి ఢాకాలో జరిగే ఆసియా శాంతిమహాసభ భారత ఉపఖండంలో శాంతి ఆసియా భద్రత, సహకారం, పశ్చిమాసియాలో శాంతి, న్యాయం, ఇందోచైనా ప్రజల స్వాతంత్ర్యం తదితర విషయాలపై చర్చలు జరుపుతుందని అయన అన్నారు.

ఇంగ్లాండ్ ప్రధాని టెడ్ హీత్, రష్యన్ కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర నేడిక్కడ ఈ విషయాన్ని పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

పాకిస్తాన్ ఇంగ్లాండ్ మధ్య శత్రుత్వం కొనసాగుతున్నదని అయన అండించారు.

పాకిస్తాన్ ఇంగ్లాండ్‌కు పాశ్చాత్యమాదిరి సత్య దేశంగా గుర్తించి తరువాతే చర్చలు జరుగుతాయని స్పష్టపరిచారు.

హక్కర్ ఇస్లామాబాద్ వెళ్ళి రావడం ఇంగ్లాండ్ ప్రతిపాదనలను వివరిస్తూనా అని ప్రస్తుతంగా అలాటి చర్చలకు పూనుకుంటాని తన శేషు తెలియచేసారని చెప్పారు.

భారత్-ఇంగ్లాండ్‌ల మధ్య ఉత్తరాలతో అన్ని అన్ని విషయాలను కూలంకషంగా చర్చించడమని తెలిపారు.

విదారణకు యుద్ధ నేరాలకు అవకాశమైన జారిని మినహాయించి మిగతా యుద్ధ కైదీలను విడుదల చేయాల్సిందని శ్రీమతి గాంధీ సేన్ ముజిబ్‌కు సూచించినట్టు తరువాత వార్తను అయన అండించారు.

పాకిస్తాన్‌తో సంధి ప్రక్రియ తర్వాతనే జరిపే చర్చలు సమీపంగా ఉన్నాయని తాను నమ్మానా అని ప్రశ్నించగా, భారత్-ఇంగ్లాండ్‌ల మధ్య వాణిజ్యాత్మక సహకారానికై అన్వేషణను కొనసాగిస్తున్నామని, అయితే వెంటనే ఏర్పడ్డ వాణిజ్యంగా జరుగుతుందని ఆశించలేమని అయన తెలిపారు.

తటస్థ మండలంగా ఉత్తర యూరప్ పార్లమెంట్ సూచన

హెల్సింకి, ఏప్రిల్ 4

ఉత్తర యూరప్‌ను ఒక తటస్థ మండలంగా ఏర్పాటు చేయాలని పోలియట్ అధ్యక్షుడు నికోలాస్ పొడ్గోర్నీ నేడు సూచించారు.

పోలియట్, ఫిన్లాండ్ మైత్రి ఒప్పంద 25 వ వార్షికోత్సవ సభ్యవంలో ప్రసంగిస్తూ అయన నూతన చేశారు,

అయిదు పోలీసుండి, అంతర్జాతీయ సమ్మేళనం నుండి ఆ ప్రాంతాలు వేరుచేసి పై ఆ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందనే ఆలోచనలు ఎలాంటి సందేహంలేదని అయన అన్నారు.

పోలియట్, ఫిన్లాండ్ మైత్రి ఒప్పంద ప్రాధాన్యతగూర్చి అయన వొక్కిచెప్పారు.

ఉత్తర యూరప్‌లో నేరాల మెత్తం యూరప్‌లో స్నేహయుత వాతావరణాన్ని వెలకొల్పుటలో యీ ఒప్పందం ప్రముఖ పాత్ర నిర్వహించిందన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రథమ వర్ధంతి ఉత్సవ కమిటీ

విజయవాడ, ఏప్రిల్ 6

కాంగ్రెసు మాజీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ॥శే॥ డి. సంజీవయ్య ప్రథమ వర్ధంతి ఉత్సవ నిర్వహణపై ఈ నెల 8 వ తేదీన జరపవలసిన శ్రీ డి. రామారావు అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది.

సమావేశంలో మాజీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు అధ్యక్షులుగా ఒక కమిటీ ఏర్పాటు చేశారు.

వర్ధంతి ఉత్సవ సందర్భంగా శ్రీ సంజీవయ్య జీవిత విశేషాలను తెలియచేస్తూ పావలీర్‌ను ప్రచురించుటకు నిర్ణయించారు.

భారత్-పోలెండ్‌ల ఒప్పందం

మత్స్యపనరుల పరిశోధనపై

బొంబాయి, ఏప్రిల్ 5

భారత్ చుట్టుప్రక్కల సముద్రజలాల్లోని మత్స్యసంపదపై సంయుక్త సహకారం, పరిశోధన నిర్వహించడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందంపై రేపు న్యూఢిల్లీలో భారత్, పోలెండ్‌ల సంతకాలు చేస్తాయి.

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న పోలెండ్ మంత్రి జెర్జీస్టోపా నేడిక

"మృతవీరుల ఆశయాలు మనకు ఆదర్శం కావాలి"

దర్శి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా జరిగిన సమైక్యతా సభలో శ్రీ మందపాటి వాగిరెడ్డి ఉద్ఘాటన

పెదకూరపాడు, ఏప్రిల్ 6

విశాలాంధ్రలో ప్రజారాజ్యం కావాలని పోరాడిన వారిలో మృతివీరుడు దర్శి లక్ష్మయ్య ఒకరు. విశాలాంధ్ర ఏర్పడిందిగాని - ప్రజారాజ్యం ఏర్పడలేదు. అందుకై ఆయన అనేక ప్రజాపోరాటాలలో పాల్గొంటూనే అశువులర్పించారు. అలాంటి మృతివీరుల ఆశయాలు మనకు ఆదర్శం కావాలని ఆయన వర్ధంతి సందర్భంగా జరిగిన సమైక్యతా సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఉద్బోధించారు.

గుంటూరుజిల్లా, పెదకూరపాడులో తాలూకా పెదకూరపాడులో మార్చి 30 న దర్శి లక్ష్మయ్య 2 వ వర్ధంతి జరిగింది.

స్థూపం వద్ద ఎర్రజెండాలతోను, తోరణాలతోను అలంకరించారు. పతాకముందుగా లక్ష్మయ్య చిత్రపటాన్ని ఊరేగించారు. వేలాది ప్రజలు దారి పొడవునా తమ ప్రియతమ నాయకుని పట్ల అభిమానాన్ని ప్రదర్శిస్తూ వీరాభినాదాన్నిచారు. తొలుతగా, రెండు ప్రదేశాలు సభా స్థలికి జరిగాయి.

10 వేల మందితో సభ

రాత్రి 9 గంటలకు బహిరంగసభ ప్రారంభమైంది. 10 వేలమంది ఎఱ్ఱటోపీలు ధరించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోగినేని ముసయ్య సభా ప్రాముఖ్యతను వివరించారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీలక్ష్మయ్యగారి ప్రజాసేవ గురించి, కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల కార్యక్రమాలలో ఆయనతో పనిచేసిన అనుభవాల గురించి వివరించారు. ప్రతి పనిని నూటికి పేదప్రజలకు అండగా నిలిచి, ప్లాస్టిక్ మార్కెటుదార్లను ఎదిరించడంలో దిట్టగా నిలకడ్డారని శ్రీ లక్ష్మయ్య తోటోర్లర్పించారు.

తర్వాత, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి, శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ లక్ష్మయ్య ఒక మహా ధ్రువ ఆశయం కొరకు పనిచేసి, ప్రజాపోరాటంలోనే అసువులుబాసిన అందరిపేరుదన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం కావాలని పోరాడిన అలాంటి వ్యక్తులకు ఆశయాలను ఆదర్శంగా పెట్టుకొని ముందుకు పోవాలని ఆయన తోటోర్లర్పించారు. తర్వాత వేర్పాటు ఉద్యమానికి దారితీసిన పరిణామాలను వివరిస్తూ ప్రసంగం కొనసాగించారు.

నిరుద్యోగానికి మూలకారణం దుర్మార్గాలు. అసలు కారణం లూటీ పెట్టుబడిదారీ వ్యవస్థ. భూసంస్కరణలు అమలుజరపని, పట్టణ ఆస్తులపై పరిమితిపెట్టి, దొంగ డబ్బు బయటకులాగి, పరిశ్రమలలో అభివృద్ధి చేసి, ప్రత్యేకరాష్ట్ర సాధించితే ఈ సమస్య పరిష్కారం కాగలదని శ్రీ నాగిరెడ్డి వివరించారు.

కామన్‌వెల్త్‌లో భారతదేశం కొనసాగాలని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

యూపీ ఉప్మిడి మార్కెట్టులో బిజెపి నేత దృష్ట్యా కామన్‌వెల్త్‌లో భారత సభ్యత్వంపట్లనుకూలిన ప్రశ్నిస్తూ సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ నరసింగరావు అడిగిన ప్రశ్నకు సమాధానంచేయగా స్వల్పంగా అభిప్రాయాలు వెల్లడించుకొనేందుకు ఒక వేదిక వుండటం ప్రయోజనకరమని శ్రీ సింగ్ తెలిపాడు.

పాక్‌కు ఇరాన్‌ద్వారా ఆయుధాలు

1971 డిసెంబరు యుద్ధ సంవర్షంలో పాకిస్తాన్‌కు ఇరాన్ ద్వారా ఆయుధాలు సరఫరా అయ్యాయని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోక్‌సభలో తెలిపారు.

న్యూఢిల్లీలో ఏప్రిల్ రాయబార కార్యాలయం అధికారులు ధాన్ విదేశం నిలిపివేసి తమ ఉద్యోగులకు తగిన ఉద్యోగం కలిగించకపోవడం జరుగలేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

పోస్టుగోను జారీయులను పాసిపోర్టులను ఇచ్చే అధికారం న్యూఢిల్లీలోని ప్రజిక రాయబార కార్యాలయం అధికారులకు ఉన్నదని అయన చెప్పారు.

పిస్తళ్ళ తయారీకి అనుమతి

పౌరులు రక్షణార్థం కాయులు పుపయోగించే 32 పాయింట్ పిస్తళ్ళ తయారీ కంపెనికి కేంద్రం అనుమతి అందచేసింది. వచ్చే నాలుగేళ్ళలో పిస్తళ్ళ ఉత్పత్తి ప్రారంభ మవుతుందని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ. పి. జెట్లీ లోక్‌సభలో వెల్లడించాడు.

హరియానా శాసనసభ వాయిదా

చండీగఢ్, ఏప్రిల్ 6

హరియానా శాసనసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. సమావేశం నెలరోజుల పాటు జరిగింది.

మార్కెట్ ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6

విజయవాడ ఆన్‌సైట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 6-4-73 నాటి లోకు వరలు (స్కింటాల్‌కు సంబంధించి ఇచ్చిన, నిమ్నలు మినహా)

ధాన్యం

	వెంబడి	అక్కుమ్
విజయవాడ	83.33	88.33

బియ్యం

విజయవాడ	103.00	116.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	160.00	188.00
రాజమండ్రి	170.00	180.00
గుంటూరు	160.00	130.00

	పెసలు	శనగలు
విజయవాడ	205.00	—
రాజమండ్రి	200.00	—
గుంటూరు	185.00	140.00

పసుపు రకాలు

	నిప్పు	మానా
విజయవాడ	312.50	660.00
కరంచాం	233.75	387.50

మిర్చి

	1 వ రకం	2 వ రకం
అనకాపల్లి	—	—
జాలివరిగూడెం	159.00	140.00

ధనియాలు

విజయవాడ	225.00

పసుపు

	కొమ్ములు	మంచలు
గుర్గిరాం	283.00	255.00
కడప	250.00	236.00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	385.00	310.00

ప్రత్తి

	పాడం	ఇక్కి
ఆదోని	203.00	260.00
పామూరు	—	—

వంటి నూనెలు

	1 వ రకం,	2 వ రకం
విజయవాడ	281.00	250.00

కొబ్బరికాయలు

(1000)

	కొత్తవి	పాతవి
విజయవాడ	650.00	—
పొలాకొల్లు	600.00	700.00

గుంటూరు హాకీవీ క్యారేజి కమిషనర్‌కు మెమొరాండం

గుంటూరు, ఏప్రిల్ 6

గుంటూరువద్దగా కిష్టా డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున మార్చి 31 వ తేదీన హాకీవీ క్యారేజి కమిషనర్ శ్రీ నారాయణస్వామికి తమ కోర్కెలపై మెమొరాండం సమర్పించారు.

మెమొరాండం సమర్పించిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రరావు, కార్యదర్శి శ్రీ సింహాద్రి నరసింహారావు, కమిటీ సభ్యులు శ్రీయుతులు షేక్ రహంతుల్లా, ఇబ్రాహీములు వున్నారు.

కోర్కెలు

వడ్డాణంగోవున్న రిక్షా బిర్లసమ్మిటిపీఒకే రోజున గ్రాండ్‌రోవుంది రైపెసు నిర్మాణ పిట్టు చేయించాలి. అందువలన యజమానులు పిట్టు అయిన ఇంద్ల సామాన్యులు ఇతర బిడ్డకు వేయ అవకాశ మందదు.

రైపెసుదున్న ఇద్దరు డ్రైవర్లున్న ఇండ్లకే పిట్టు చేయాలి

కుటుంబంలో ఒక రిక్షాకు ఎక్కువ వున్న రిక్షా లైసెన్సులు రద్దు చేసి రిక్షాలు త్రొక్కే జీవనమున్న రిక్షా డ్రైవర్లకు డ్రైవర్ లైసెన్సు నివ్వాలి.

రిక్షా పిట్టు చేయుటకు ముందే రిక్షా డ్రైవర్లకు డ్రైవర్ లైసెన్సు నివ్వాలి.

(పతి యజమాని ఒకలావాశో పాటు రెండు బోర్లోను దాటకుండా చేయాలి అడేరాలి.

రిక్షాలను (ట్రాన్స్‌ఫరుచేయు నిషేధించి రద్దు చేయాలి. ఇప్పటికి మూడు లైసెన్సులు చొప్పున డ్రైవర్లకు నివ్వాలి.

లైసెన్సులు లేని డ్రైవర్లకు రిక్షాలు నిచ్చే యజమానులపై కేసులు పెట్టాలి. రిక్షా లైసెన్సులు కొత్తవి జారీ చేయాలంటే, హాకీవీ క్యారేజి కమిషనర్ శ్రీ నారాయణస్వామి రిక్షా కార్మికుల కోర్కెలను సానుభూతితో విన్నాడు. తప్పక కొద్దిరోజుల్లో యూనియన్ వారికి తెలుపుతాడని హామీ నిచ్చాడు.

సోవియట్ చే ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఏప్రిల్ 5

వార్తా ఉపగ్రహం మోల్నియా-1ను సోవియట్ నేడు ప్రయోగించింది.

అంతరిక్ష టెలిఫోన్, టెలిగ్రాఫ్, రేడియో కార్యక్రమాలను కల్పించడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుంది.

ప్రభుత్వ గోడౌన్ నుండి 8 వేల బస్తాల వడు మాయం

తమిళనాడు శాసనసభలో తీవ్ర గందరగోళం

మద్రాసు, ఏప్రిల్ 5

పౌర సప్లయిస్‌శాఖలోని వేతనూర్ లోని ప్రభుత్వ గోడౌన్‌లో జరిగిన 8 వేల బస్తాలపై గా వడ్డు దొంగతనంపైన నేడు తమిళనాడు శాసనసభలో గందరగోళానికి దారితీసింది. ప్రతిపక్షపక్షాలు అనేకమంది సభ్యులు తీవ్రనినాదాలను చేస్తూ సభలో ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది. విచారణ జరుగుతోందని సమాధానం చెబుతూ ఆహారశాఖమంత్రి శ్రీ పి. నారాయణస్వామి సభలో తీవ్రనినాదాలను వ్యతిరేకించారు.

దొంగిలించబడిన వడ్డు విలువ రు. 3.5 లక్షలుంటుందని మంత్రి చెప్పాడు. ఏడెంటు 68 వేలబస్తాలను పేకరించారని, అందులో 40 వేల బస్తాలను మరవట్టించడం జరిగిందని, మిగిలిన 18 వేల బస్తాల వడ్లను గోడౌన్‌లో ఉంచడం జరిగిందని అయన చెప్పాడు.

మార్చి 25 న ఒక గది తాళాలు కనిపించలేదని, మరొక గదికి పీట పగలగొట్టబడి ఉందని అయన చెప్పాడు.

పోయినవడ్లలో 1,324 బస్తాలు పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారని, ఇప్పిద్దరిని అరెస్టు చేశారని మంత్రి చెప్పాడు. ఏడెంటు సర్కారులో ఉన్నదని అయన చెప్పాడు.

వాయిదా తీర్మానాలను డిప్యూటీ స్పీకర్ తోసివేస్తున్నారు

ప్రభుత్వ గోడౌన్ల నుండి ఆహారధాన్యాల దొంగతనాలను నివారించడానికి ప్రభుత్వం తర్వలో తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర వేతనంలో ప్రైవేటు ఎజెన్సీ వద్దకికి సప్లయి చెప్పాలని ప్రభుత్వం యోచిస్తోందని అయన అన్నాడు.

పార్టీ ఫిరాయింపుదార్లపై కఠిన చర్యలు: మంసాయిదా బిలు సిద్ధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పార్టీలు ఫిరాయించే లెజిస్లేటర్లపైకఠిన చర్యలు తీసుకోడానికి ఉద్దేశించిన మురాయిదా బిల్లును కేంద్రమంత్రివర్గం నేడిక్కడ సూత్రంగా ఆమోదించింది.

ఈ బిలు మేరకు పార్టీ ఫిరాయించిన లెజిస్లేటరు తన పీఠాను వెంటనే రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడవలసి వుంటుంది.

ఈ బిల్లును ఆమోదించడానికి రాజ్యాంగ సవరణ అవసర మవుతుంది.

ఈ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశ పెట్టనున్నారని తెలుస్తున్నది.

ఇటీవల ముఖ్యమంత్రులతో ప్రధాని శ్రీమతి గాంధీ జరిపిన చర్చల ప్రాతిపదికపై ఈ ముసాయిదా బిల్లును రూపొందించారు.

పార్టీ ఫిరాయింపులను నిరోధించి అధికారిక కమిటీ చేసిన సిఫారసులపై ఈ బిల్లు ఫిరాయింపుదార్లపై కఠినమయిన చర్యలను ప్రతిపాదిస్తున్నది.

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులతనుని సరిగా దిగువసభ సభ్యులే పుండాలనేకూడా ఈబిలు నిర్దేశిస్తున్నది పోతే ఎంబిలు కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్యపై పరిమితి విధిస్తున్నది.

ఫాన్సు మంత్రివర్గం ఏర్పాటు

పారిస్, ఏప్రిల్ 5

ఫ్రాన్సు అధ్యక్షుడు జార్జి పాంపిడో నేడు నూతన మంత్రివర్గం ఏర్పాటుచేస్తూ ఒక ప్రకటన చేశారు. విదేశాంగవ్యవహారాల శాఖకు అత్యంత విశ్వసనీయుడైన మైఖేల్ జాబ్రిన్‌ను నియమించారు.

పాంపిడో ప్రధాన మంత్రిగా వున్నప్పుడు జాక్వస్ చాంపిడో మంత్రివర్గ డైరెక్టరుగా వున్నాడు.

ఇండిపెండెంట్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు కెలాగిని తిరిగి ఆర్థికమంత్రిగా నియమించారు. మరో ఇండిపెండెంట్ రిపబ్లికన్ రేమాండ్ మార్కెలిన్‌ను హోంమంత్రిగా నియమించారు.

లారీ ప్రమాదంలో 5 గురి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 6

రిజర్వాయర్లజిల్లా ఆనవాలి రోడ్డులోని సబ్బవరంవద్ద నిన్న జరిగిన లారీ ప్రమాదంలో 5 గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించినట్లు యాక్సిడెంటు కలిగిన అధికారి సమాచారం తెలుపుతుంది.

ఈ ప్రమాదంలో గాయపడ్డ మరో వ్యక్తిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు యింకా అందలేదు.

అధికారవర్గాల్లో మెకానిక్ గ్రామంవద్ద రోడ్డుపై వెడుతున్న ఎద్దుబండ్లను ఒక లారీ తీసుకొనుండో అద్దదువ్యక్తులు మరణించారు.

మండలి విమర్శ

(1వ పేజీ తరువాయి)

తెల్లదొరేతనపులకి కోటీశ్వరులయ్యారు.

దేశంలో చలామణి అవుతున్న 6 పేం కోట్ల దొంగడబ్బుకు వీరు అధిపతులు. ఈ దొరల వర్గం మూసంస్కరణలకు, పట్టణ ఆస్తుల పరిమితిలాంటి ప్రతిపాదిత చర్యలకు వ్యతిరేకంగా మితవాద పార్టీలతో కలసి అరిసింపే పేర్పాటు ఉద్యమం అన్నారు.

చిన్న రాష్ట్రాలు ఏర్పాటుచేయడంద్వారా పరిపాలనవర్గాలు అధికారాన్ని చేజిక్కించుకోవాలనే అధికార దాహంతో చేస్తున్న హడావిడి అని అన్నారు.

ఈ ఆర్థిక పరిస్థితిలో పేద ప్రజలు కమనించాలని, ప్రభుత్వం తలపెట్టిన ప్రతిపాదిత చర్యలకు తోడ్పాటు యివ్వాలని అయిన విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత సభలో శాసనసభ్యుడు శ్రీ కమమూరి సోమేశ్వరరావు శ్రీ కొచ్చెర్ల రాజాబాబుగారు ప్రసంగించారు.

కొత్తపాలెంలో

అవనిగడ్డ, ఏప్రిల్ 5

స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు అయినా తిండానికి తిండి, వుండడానికి విడి లేక అల్లాడిపోతున్న ఆశేష ప్రజానీకం దారదను తొలగించుకునేందుకు దేశంలో దారిద్ర్యం పోగొట్టుటకు అనేక ఆర్థికాభివృద్ధికర మైన సంస్కరణలను అమలు జరుపవలసిన ఆవశ్యకతలో ప్రాంతీయభాషాసమస్యతో సతమతమయ్యే నవీన్ పటాయక్ ప్రభుత్వం విఫలకరమని, కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామంలో ఉగాదివాడు జరిగిన పెద్ద బహిరంగ సభలో మాజీమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అన్నారు.

శ్రీ కృష్ణారావు 73 ఎడ్ల జతలతో పూన్నన రథముపై కూర్చుండబెట్టి కొత్తపాలెం, కొక్కిలిగడ్డ, కొత్తపాలెం, మూడు మైళ్ళ ప్రహ్మాండమైన ఊరేగింపు చేశారు. స్త్రీలు, పురుషులు అనేకమంది పాల్గొనిన బహిరంగసభలో వర్తమాన్ శ్రీ పత్తి శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీ కోమాటి పున్నయ్య, భాగవతార్ గారు, శ్రీ వంకా మల్యాద్రిగారు వక్తలు తప్పక గేయాలు, పద్యాలు పాడారు.

పండాయితీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణగారు మాట్లాడుతూ, పేదవర్గాలకు శ్రీ మండలి వెంకటకృష్ణారావు చేసిన సేవను కొనియాడారు.

కానన సమ్యుడు శ్రీ కమమూడి సోమేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యములో ప్రతిదానికి మాట్లాడేహక్కు వుంటుంది, పేర్పాటు వాదులు ప్రజాస్వామ్యాన్ని మట్టుపెట్టి అరాచకమును ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

శ్రీ మండలి మాట్లాడుతూ ప్రజల విద్యా వసరములను తీర్చవలసి తీవ్రమైన కృషి జరగాలని, భారతియతంగా సంస్కరణలు అమలు జరుగకపోతే దేశం అరాజకం పాలయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. ప్రజలు అమితోత్సాహంగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

రిక్షా కార్మిక యూనియన్‌కు ప్రారంభోత్సవం

అవనిగడ్డ, ఏప్రిల్ 1

దేశంలో ప్రతివారు కష్టపడి పనిచేసుకొని, ఆదరణను తీర్చుకుంటూ పొదుపు చేసుకొని, దేశంలో పేదరికం పారద్రోలడానికి జరుగుతున్న ప్రయత్నములకు తమ ప్రదం చేయవలసిందిగా మాజీ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అవనిగడ్డ రిక్షా కార్మిక సంఘ యూనియన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

రిక్షా కార్మికులు గాంధీ క్షేత్రములో సమావేశమై శ్రీ మున్నగూడి కృష్ణమూర్తిని అధ్యక్షుడుగా కార్మికసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

60 మంది రిక్షా కార్మికులు అవనిగడ్డ బజారులో ఊరేగింపుతో గాంధీచౌక్‌లో జరిగిన బహిరంగ సభలో మాజీ మంత్రి శ్రీ ముళ్ళపూడి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ రిక్షా కార్మికులకు సొంత రిక్షాలను యివ్వవలసిన అవసరం ఉన్నదని, అద్దెకు ఎక్కువగా వుండటంవల్ల కష్టపడినవారికి ఇంకేమీ లేదని అన్నారు. యజమానులు కూడా అద్దెకు తగ్గించడం అవసరమన్నారు. దురలవాట్లు తగ్గించుకుని సంపాదించుకున్న డబ్బును పొదుపు చేసుకోవలసిందిగా కష్టపడి చేశారు సమస్యతో వుండాలని ఇందిరాగాంధి చాయకత్వాన్ని బలపరచాలని అన్నారు.

బ్రహ్మానందరెడ్డి ప్రకటన పట్ల హర్షం

అవనిగడ్డ ఏప్రిల్ 6

"ఆంధ్రప్రదేశ్ సమైక్యత కొరకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ ముఖ్య సంక్షోభము నుండి మనం ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుటకు ప్రయత్నించడం హర్షదాయకమని వారి కృషి జయప్రదమగునని కోరుచున్నదిగా ఆంధ్ర తెలంగాణా వాయుదులను మాజీ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు కోరారు

పెదకళ్ళేపల్లిలో జరిగిన పెద్దబహిరంగ సభలో శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ దేశములో పేదరికం పారద్రోలడానికి అవసరమైన సంస్కరణలు శాంతియుతంగా అమలు జరుగవలసిన సమయములో చిన్నపిన్న సమస్యలు ఆటంకపరుతూ సామరస్యంగా సమస్యలు పరిష్కారం చేయడం అవసరమని అన్నారు.

సభకు శాసనసభ్యులు శ్రీ కమమూడి సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రేక్షకులు పాల్గొన్నారు. వారి అవసరాల కొరకు కృషి చేయాలని అన్నారు.

గ్రామ యువజన కాంగ్రెసు అధ్యక్షులు సమైక్యతా ప్రదర్శన జరిపారు.

మైకా కార్మికుల రిలే నిరాహారదీక్ష

గూడూరు, ఏప్రిల్ 6

మైనర్ వ్యవస్థీకరించిన కనీస వేతనాలను అమలుపరచాలని కోరుతూ నెల్లూరు జిల్లా గూడూరులోని కల్యాణరావు మైకాని, కలిచేడు షా మైకాని, పైలాపురం కృష్ణా మైనింగ్ కంపెనీ, గోనెపెంపుం కార్మికులు నేడు రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.

నేటి నిరాహారదీక్షలో కె. గోపాల కృష్ణయ్య, టి గురవయ్య, అని వినప్పాలు, ఆర్. వంపట్, గోనిగుంట వెంకటయ్య, దాసరి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఎన్. జి. ఓ. ల సమ్మె

కాలానికి వేతనం

సి. ఐ. టి. యు. నాయకుల ప్రకటన

భద్రాచలం, ఏప్రిల్ 5

యన్. జి. ఓ. లపై గల అన్ని నేరములను ఉపసంహరించి సమ్మెకాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించవలసిందిగా సి. ఐ. టి. యు. రాష్ట్రశాఖ ప్రభుత్వాన్ని కోరింది.

సి. ఐ. టి. యు. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణ, కార్యదర్శులు శ్రీ యన్. ప్రసాదరావు, శ్రీ యన్. వి. భాస్కరరావు నిన్న ఇక్కడ ఒక సంయుక్త ప్రకటనలో పై విజ్ఞప్తి చేశారు.

సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించకుండా ఉద్యోగులపై ప్రభుత్వంలో సాధించిన తర్వాతను పూనుకుంటున్నదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తర్వాత అనేకమంది యన్. జి. ఓ. లు ఒక దరఖాస్తులను సెలవును కోర్కెలుకలిగి గా, దాదాపు 80 వేలమంది శాశ్వతిక ఉద్యోగులు సమ్మె కాలాన్ని పూర్తి వేతనాన్ని కోర్కెగలరని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ముప్పై నిబంధనల రద్దుకై జరిగిన ఉద్యమంలో పాల్గొనడంద్వారా ఎన్.జి.ఓ.లు ఎంతో కాలాన్ని వృథా చేసుకున్నారని, ఈ సమ్మె వల్ల యన్. జి. ఓ. ఉద్యమానికి వ్యతిరేకులైన దిగా రాజకీయపక్షాలు బాట చేసుకున్నారని వారు పేర్కొన్నారు.

యన్. జి. ఓ. లు మనంచుటేస్తే అనవసరాల ప్రాతిపదికపై వేతనం, బోనస్ వంటి ప్రాథమిక హక్కుల కోసం పోరాటాలు జరుపవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

కలకత్తా రేవు కార్మికులచే "కోర్కెల దినం"

కలకత్తా, ఏప్రిల్ 5

కలకత్తా రేవు ప్రాంతంలో వేలాది రేవు కార్మికులు ప్రదర్శనలు జరపడం ద్వారా "కోర్కెల దినాన్ని" జరిపారు. ఏప్రిల్ 10 నుండి దేశంలో ఇతర ప్రధాన రేవు కార్మికులతో పాటు కలిసి కోర్కెలపరిష్కారంకోసం నిరవధిక సమ్మె చేయాలని కలకత్తా రేవు కార్మికులు నిర్ణయించుకున్నారు.

రేవు కార్మికులతో కలకత్తా - పోర్టు కామర్స్ యూనియన్ అధ్యక్షుడు నేటి సాయంత్రం (బహ్మాండమైన ర్యాలీ జరిగింది.

ఇండియన్ నావల్ డాక్ - యార్డు ఉద్యోగులతోసహా నౌకాశ్రయం చెందిన వేలాదిమంది సివిల్ ఉద్యోగులు, మూడవ వేతన సంఘం నివేదికను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలో వందలాది మంది మిల్లు కార్మికులు వచ్చి కలిశారు. ఈ ప్రదర్శన నావల్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు జరిగింది.

అఖిల భారత నావల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్ కులకర్ణి ప్రసంగించారు కృతజ్ఞత వేతన సంఘం సిఫారసులను అమలు చేయవలసిందిగా కనీస వేతనాన్ని రు. 350 లుగా నిర్ణయించాలని, డి. ఎ. ను జీతనిష్పత్తిగా కలుపుకుంటూ సవరించాలని అయన డిమాండ్ చేశారు.

రాష్ట్రాలకు ఓవర్‌డ్రాఫ్టుల సప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు బ్యాంకు నుండి ఓవర్ డ్రాఫ్టులు తీసుకొని పథకాన్ని అమలు చేసి నప్పటి నుండి, ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా వాడి అప్పు పరిమితి కంటే ఓవర్ డ్రాఫ్టులు కాలపరిమితి అర్థిక మంత్రి శ్రీ రావన్ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

హర్కర్

(1 వ పేజీ తరువాయి)

నికి జరిగే పంచ్రదింపుల్లో లాగంగా ప్రదాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె ప్రత్యేకదూతగా తనను పంపారని శ్రీ హర్కర్ రాత్రి విమానాశ్రయంలో విలేకరులకు చేసిన ప్రకటనలో చెప్పారు.

ఢిల్లీకి బయలుదేరే ముందు చివరి సారిగా బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి డా. కమాల్‌హుస్సేన్‌తో తన్నులు జరిపారు.

హైకమిషనర్ శ్రీ మణిమల్ దత్, డిప్యూటి హైకమిషనర్ కె. ఎన్. దీక్షిత్, బంగ్లాదేశాంగ శాఖ కార్యదర్శి ఎం యుక్‌కరీంలు అక్కడే ఉన్నారు.

గత 5 రోజులుగా కాస్త బంగ్లా భాషకు అంతోటపడుతున్న తన్నులు ముగింపే ముందు నిన్న శ్రీ హర్కర్ రెండుసార్లు ముజీబ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు. హర్కర్, ముజిబర్‌ల మధ్య జరిగిన ఈ సమావేశం అ మ్ కొనసాగుతూ జరిగింది. దాంతో శ్రీ హర్కర్ ప్రయాణం ఒకరోజు ఆలస్యమవడింది. లేకపోతే, శ్రీ హర్కర్ నిన్ననే భారతకు తిరిగి రావలసింది.

ఐ. ఎన్. టి. యు. సి అనుబంధ యూనియన్‌లో చీలిక

బొంబాయి, ఏప్రిల్ 5

ఐ. ఎన్. టి. యు. సి నాయకత్వాన ఉన్న రాష్ట్రీయ మిల్లుమజ్దూర్ సంఘం నేడు చీలిపోయింది.

ఈ యూనియన్ 2,25,000 మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

మహాత్మాగాంధీ సంవత్సరాది వందర్యంగా సమ్మె 500 మంది కార్మికులు సమావేశమై "ముంబాయిమిల్లు మజ్దూర్ సంఘ్" అనే పేరుతో మరొక సంఘాన్ని ఏర్పరచుకోవాలని తీర్మానించారు.

ముంబాయి కాంగ్రెస్‌లో వర్గపోరు ఇంకా ఉధృతం పరిస్థితిని తెలియస్తోంది. ఈ యూనియన్ అధ్యక్షుడు బొంబాయి కాంగ్రెస్ నాయకుడు, మహారాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వసంతరావుపాటిల్ బావమరిది బాసంత్‌పాల్కేకు పై యూనియన్ అధ్యక్షుడికీ మధ్య ఉన్న తగాదాలు ఈ చీలికకు కారణమని తెలుస్తోంది.

పరిశ్రమల రంగం సన్నులు

శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇతర రంగాలకంటే పరిశ్రమల రంగం తక్కువ పన్ను చెల్లించుతున్నదన్న అభిప్రాయం సరికాదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఈ విషయం చెప్పారు.

పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో యెక్కువ ఆదాయం పొందేవారు యెక్కువ పన్ను చెల్లించుతుండగా, భారత దేశంలోనే యెక్కువ ఆదాయం వచ్చేవారు తక్కువ పన్నులు చెల్లించడం జరుగుతున్నదా? అని ఆజాద్ ప్రశ్నించారు.

ఇది నిజం కాదని మంత్రి చెప్పారు.

అమెరికాలో ఇటీవలయెక్కువ ఆదాయం పొందేవారి మీద విధించే పన్ను తగ్గించ బడిందని మంత్రి చెప్పారు.

భారతదేశంలోని పన్నుల స్థాయి కూడా పోల్చిచేయబడి దాదాపు తక్కువ అని అన్నారు.

పాక్ సైనికులచే 12 మంది భారత యుద్ధఖైదీల కాల్చివేత

న్యూఢిల్లి, ఏప్రిల్ 5

పశ్చిమ రంగంలో పట్టుబడిన, లేదా లొంగిపోయిన ఆనంతరం 12 మంది భారత సైనికులను పాక్ సైనికులు కాల్చి చంపారని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

భారత యుద్ధ ఖైదీలపట్ల పాక్ సైనికులు అమానవీయ మైన ఆయుధ మను ప్రవర్తనను భారతప్రభుత్వం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు తెలియచేసిందని, ఇంత వరకు సమాధానం రాలేదని అన్నారు.

భారత యుద్ధఖైదీలనుండి సమాచారం రాబట్టటానికి పాక్ పై సైనికులు అనేక విధాల హింసించారని అన్నారు.

పాకిస్తాన్ నుండి స్వదేశానికి వచ్చినమొత్తం యుద్ధఖైదీల అందజేసిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరమే రెడ్‌క్రాస్ సంస్థకు వివరాలను పంపడం జరిగిందని అన్నారు.

రాజ్యాంగ రీత్యా అసెంబ్లీ అధికారాలు

తమిళనాడు శాసనసభలో తీర్మానం

మద్రాసు, ఏప్రిల్ 5

రాజ్యాంగరీత్యా శాసనసభకున్న అధికారాలు, బాధ్యతలతో డోక్యం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి యుక్త మైదిగాదని, ఫెడరల్ ప్రజాస్వామ్య వ్యవస్థను కూటమిపార్టీతో పెళ్ళగించడమేనని పేర్కొంటూ నేడు తమిళనాడు శాసనసభలో ప్రవేశ పెట్టబడిన ఒక అనధికారతీర్మానంపై అనేకమంది సభ్యులు చర్చ జరిగింది



సామర్లకోటలో ప్రజాప్రదర్శన

సమైక్యతను కోరుతూ కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన

సామర్లకోట, ఏప్రిల్ 6

రాష్ట్ర సమైక్యతను కోరుతూ భూసంస్కరణలను వెంటనే అమలుజరపాలని, అధిక ధరలను అరికట్టాలని, ఆహార రాష్ట్రాలలో వ్యాపారాన్ని ప్రాథమికం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సామర్లకోటలో కమ్యూనిస్టుపార్టీ, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఏప్రిల్ 1 వ ప్రజా ప్రదర్శన, బహిరంగసభ జరిగాయి.

భూ సంస్కరణలను కోరుతూ, సమైక్యతను బలపరుస్తూ, ఇంకా ఇతర డిమాండ్లను తెలిపే వినాదాలను ప్రదర్శకులు ఇచ్చారు. ప్రదర్శకులు ఈ వినాదాలు ఉన్న పేకార్డులను చేబూని నడిచారు. ప్రదర్శనకు అడుగడుగునా చక్కని ప్రజాదరణ కనిపించింది.

ఎటి చీటీలోనూ ప్రదర్శనను అపి అక్కడివారు మందిపిచ్చు అందించారు.

ప్రదర్శనకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కార్మిక నాయకులు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి పట్టణకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎం. డి. యూసూఫ్‌లు నాయకత్వం వహించారు.

ఈప్రదర్శన అనంతరం శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

దేశంలో అభివృద్ధి విరోధక శక్తులు ఒక కూటమిగా తయారై దేశంలో సృష్టిస్తున్న అనారకంలో భాగమే ఈ వేర్పాటు ఉద్యమమని బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు వేర్పాటు నాయకులకు ఉద్దేశమూలక ఉన్నవాటు ఇవ్వాలని అన్నారు. ఈ ఆందోళనకి మూల కారణం విరుద్ధోగసమస్య. ఈసమస్య పట్టణ అన్నులపై గిరిజనులకి విరివిగా, భూసంస్కరణలు, దొంగ దిబ్బలను కూడటానికి లాగబడి, కొత్త పరిశ్రమలు స్థాపించడం మొదలైన అభివృద్ధికర చర్యలతో ముడివేసుకు పోయాం దిన్నారు. ఈ సంస్కరణలు జరిగితేనే కాపీ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదన్నారు. ఈ అభివృద్ధి అంతా సమైక్యాంధ్రలోనే సాధ్యమని ఆయన అన్నారు.

అనేక లోటు పాట్లతో ఉన్న ప్రస్తుత భూ సంస్కరణల చట్టాన్ని అమలు పరిచినా ఆంధ్రలో సుమారు లక్షన్నర ఎకరాల మిగులు భూమి లభిస్తుందని పట్టణకమ్యూనిస్టుకార్మిక నాయకులు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి అన్నారు. అయన రిక్షా మహా ప్రదర్శన వివరాలను ప్రజలకు తెలియ జేశారు. వేర్పాటు ఉద్యమం కారణంగా దరలు విపరీతంగా పెరిగాయనీ, అందుకు కారణం వేర్పాటు నాయకులైన రైస్‌మిల్లర్లు, బడా వ్యాపారులేనని ఆయన అన్నారు.

టాక్సీలకు 35 శాతం కార్ల కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

దేశంలో పుర్వత్తి అవుతున్న మొత్తం కార్లలో ఇకనుండి టాక్సీలకు 35 శాతాన్ని కేటాయించడం జరుగుతుందని భారీపరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. ప్రస్తుతం 10 శాతాన్ని మాత్రమే కేటాయించడం జరుగుతున్నది. ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించ డానికి యీ చర్య తీసుకున్నట్లు చెప్పారు.

భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అనుబంధ సంస్థలపై అందుతున్న పరిపాలన జరిగిన తర్వాతకు సమాధానమిస్తూ రానున్న రెండు సంవత్సరాలలో టాక్సీలకుగాను 14 750 కార్లు అదించగలమని అన్నారు.

ప్రయాణీకుల కార్లకు సంబంధించి క్వాలిటీ కంట్రోలును అధికంగా అమలు పరచడానికి ప్రభుత్వం త్వరలో అదికారాలను చేపట్టగలదని హామీ ఇచ్చారు.

స్కూటర్ల సరఫరా

స్కూటర్ల సరఫరాను పెంచడానికి కృషి చేయగలమని మంత్రి హామీ ఇచ్చారు. అయితే ప్రణాళికాంతానికి దేశంలో సంవత్సరానికి 3 లక్షల స్కూటర్లు ఉత్పత్తి కాగలవని చెప్పారు. ప్రస్తుతం 61 వేల స్కూటర్లు ఉత్పత్తి అవుతున్నాయి.

వాగన్ల ఉత్పత్తి యూనిట్ల స్వాధీనం

వేమువేలూరంగంలోని వ్యాగన్ల ఉత్పత్తి యూనిట్లలో అర్థికంగా దెబ్బతిన్న యూనిట్లను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన తెలియ జేశారు.

ట్రాక్టర్ల దిగుమతి నిలిపివేత

ట్రాక్టర్ల దిగుమతిని నిలిపివేసి, దేశంలోనే వాటి ఉత్పత్తిని పెంచడానికి నిర్ణయించినట్లు శ్రీ పాటిల్ ప్రకటించారు. అనావృష్టికి గురైన రాష్ట్రాలకు దిన్ను చిన్న ట్రాక్టర్లను, మరమగ్గాలను, కెటాయించడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

మంత్రి సమాధానం అనంతరం అనుబంధ పద్దులను సభ ఆమోదించింది.

రాష్ట్ర సమైక్యత కోరుతూ వేయిమంది ప్రదర్శన

పర్కాల తాలూకా కొత్తపల్లి గ్రామంలో

(విశాలాంధ్ర విశేషకరి)

వరంగల్, ఏప్రిల్ 6

సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రక్షింపబడాలని, కరువు పనులు కల్పించాలని వరంగల్ జిల్లా - వరంగల్ తాలూకా కొత్తపల్లిలో మార్చి 31 వ తేదీన వేయిమందితో ప్రజా ప్రదర్శన జరిగింది.

అధిక ధరలు అరికట్టాలని, గుత్త వర్తకులను ప్రభుత్వం ఆదుకోకుండా చేయాలని, పేదలకు ఇండ్లు భూములు పట్టాలను ఇవ్వాలని ప్రదర్శకులు నినాదాలు ఇచ్చారు.

ప్రదర్శన అనంతరం రెండువేల మందితో బహిరంగసభ జరిగింది. ఈ సభలో జిల్లాకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామదాసు, శ్రీ పి. మల్లయ్య, శ్రీ శె. సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. సభకు శ్రీ వి. సమ్మయ్య అధ్యక్షత వహించారు.

ఈ గ్రామంలో భూస్వాములు కమ్యూనిస్టు కార్యకర్తలను నక్సలైట్లుగా చిత్రించడానికి తమ్మడు రిపోర్టు ఇచ్చారు. అయితే విచారణలో ఆధారాలు లేనందున కమ్యూనిస్టు కార్యకర్తలు విడుదల చేయబడ్డారు. ఈ సందర్భంలో యీ ప్రదర్శన జరిగింది.

వంటిబొగ్గు కొరత నివారణ చర్యలు

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

బొగ్గుగనుల మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ కలసి సమన్వయంగా తగు చర్యలు తీసుకుంటున్నందువల్ల, దేశంలోని కొన్ని ప్రాంతాలలోగల వంట బొగ్గు కొరత నివారించడమైనదని నేడు లోక్‌సభలో రైల్వేమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా చెప్పారు.

పాక్ యుద్ధ ఖైదీల విడుదల సమస్య

శ్రీ స్వరణ్‌సింగ్ చే ప్రభుత్వ వైఖరి పునరుద్ఘాటన

కలకత్తా, ఏప్రిల్ 6

మిగిలివున్న పాక్ యుద్ధ ఖైదీల విడుదల సమస్యపై భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, అది భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు సంబంధించిన సమస్య అని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

బర్మా లో పర్యటించడానికి బయలుదేరుతూ కలకత్తా విమానాశ్రయంలో శ్రీ స్వరణ్‌సింగ్ విలేకరులతో మాటాడారు. ఆయన మూడురోజుల పాటు బర్మాలో పర్యటిస్తారు.

ఎత్తిన రంగంలో నడుపబడిన పాక్ యుద్ధ ఖైదీలందరినీ ఇప్పటికే స్వదేశానికి తరలించడం జరిగిందని, భారత్ - బంగ్లా సంయుక్త సైనికాధికారులకు లొంగిపోయిన పాక్ యుద్ధ ఖైదీల విడుదల సమస్యపై బంగ్లాదేశ్‌తో సంప్రదించకుండా భారత్ ఏకపక్ష నిర్ణయం తీసుకోజాలదని శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటించారు.

పాకిస్తాన్ గుర్తింపు బంగ్లాదేశ్‌ను గుర్తిస్తే పాక్ యుద్ధ ఖైదీలను భారతదేశం ఏకపక్షంగా విడుదల చేయాలనని అనుకున్నట్లు అమెరికా పత్రిక న్యూస్ వీక్‌లో వచ్చిన వార్తను ఆయన ఖండించారు.

"అది పట్టి తప్పుడు వార్త. యుద్ధ ఖైదీల సమస్యపై భారత్ వైఖరిని కొన్ని విదేశ పత్రికలు వక్రీకరిస్తుండడం అత్యంత విచారకరం. ఆ విషయమైతే భారత వైఖరిలో మార్పే వచ్చివుంటే ఆ విషయాన్ని అసలికా పత్రికలకంటే భారత పత్రికలే ముందు ప్రచురించి వుండేవి" అని ఆయన స్పష్టీకరించారు.

యుద్ధ ఖైదీల విడుదల సమస్యపై భారత ప్రభుత్వం తన వైఖరిని అనేక సందర్భాల్లో స్పష్టపరిచినదనీ, ఆ సమస్య పరిష్కరించబడకపోవడం జరగలేదనీ ఆ సమస్య పరిష్కరించబడితే తప్ప ఆ విధంగా జరగలేదనీ స్వరణ్‌సింగ్ అన్నారు.

బర్మా పర్యటనపై

బర్మా - భారత్ మధ్య మంచి ఇరుగు పొరుగు సంబంధాలు ఉన్నాయనీ, భారతదేశంలో ఇప్పుడు హింసా వాతావరణ చేయడం లేదనీ ఆయన వివరించారు.

భారత్ - బర్మాల మధ్య ఎలాంటి వివాదాలు, సమస్యలు లేవని అని ఆయన స్పష్టీకరించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ వెంట మరికొంతమంది అధికారులుకూడా ఉన్నారు.

మంగళగిరిలో మూడు ముక్కల ఆటగాళ్ళ దౌర్జన్యాలు

తోవనుపోతున్న స్త్రీ నుంచి రు. 830 అపహరణ

మంగళగిరి, ఏప్రిల్ 6

మంగళగిరిలో మూడు ముక్కల ఆటలు విపరీతంగా జరుగుతున్నవి. బాగా రద్దీగా వున్న బజార్లలో విచ్చలవిడిగా అడుతూ అమాయకంగా కనిపించే వ్యక్తులను బలవంతంగా ఆటలోకి దింపి, వారివద్ద దోచే వంచించుకున్నారు. అప్పటికే వారి దాహం తీరక, తోవన వెళ్ళే వాళ్ళను దౌర్జన్యంగా ఆపి, వారివద్ద మన్ను దిబ్బను దోస్తున్నారు. నిన్నటిరోజున ఇత్తుం సీతారామమ్మ అనే స్త్రీ కూరగాయలు అమ్ముకొని వెళ్ళుతుండగా ఆమె బట్టలో వున్న దిబ్బ నందిని మూడు ముక్కల ఆడే వ్యక్తులు బలవంతంగా లాక్కొని వెళ్ళారు. ఆ సందర్భంలో ఆమెకు ఎవరో ఇవ్వవలసి యిచ్చిన దిబ్బ రు. 830 లు వున్నవి. ఏదోలాగ క్రితం పొదుగూరు వెళ్ళుతున్న ఒక వ్యక్తిని బలవంతంగా ఆపి, అతన్ని వత్తిడిచేసి ఆటలోకి దింపి అతని వద్దవున్న రు. 300 అపహరించారు.

ఇదే కాకుండా తిరి దిండ్రులు తమ పిల్లలకు చిల్లరపెట్టాలని తెమ్మని దిబ్బ యిచ్చి పంపించితే ఆ దిబ్బలు ఈ పేకాటగాళ్ళు బలవంతంగా లాక్కొని వెళ్ళడం పరిపాటిగా వున్నది.

మెయిన్‌బజారులో మూడు ముక్కల ఆటలు పెట్టి దౌర్జన్యంగా అత్యవహరించుతున్నా పట్టించుకోవే వాళ్ళు కనిపించడం లేదని ప్రజలు ఆందోళన పడుతున్నారు.

దొంగతనాలు కూడ విపరీతంగానే జరుగుతున్నవి. వారం రోజుల క్రితం గవర్నమెంటు ఆస్పత్రి కాంపౌండు శ్రీ కంకరరావు భార్య పిల్లలతో క్యూలో టిక్కెట్టు తీసుకుంటుండగా ఆమె మెడలోని 7 సవర్ల బంగారు గొలుసు త్రెంచుకొని పారిపోయాడు. ఈ దొంగతనం ఎవరి వల్ల జరిగిందో ప్రజలు అనుమానించుతున్నారు. వీరు పాత నేరీడు. కాని వారిమంది దొంగిలించిన వస్తువులు రాబట్టడంలో పోలీసులు విఫల మయ్యారు.

ఈ దొంగతనాల గురించి ప్రజలు చెప్పుకొనటానికి కూడ భయపడుతున్నారు. ఈ మధ్య ఒక దొంగతనంగురించి బస్ స్టాండ్ వద్ద ఇద్దరు వ్యక్తులు మాట్లాడు కుంటుండగా ఆ సంభాషణ విన్న పాత నేరీడు ఒకడు ఆ తిరుబాట్ర త్రాగివచ్చి కత్తి తీసుకొని వైశ్య ఉపాధ్యాయుడు చేస్తూ తను దొంగతనం చేసింది నిజమేనని అది ఒక వృత్తి అని ఒకవేళ తమ దొంగతనం మానుకున్నా ఈ పూర్వో దొంగతనాలు జరక్కుండాచూస్తానని గ్యారంటీ యిస్తానా అని బెదిరిస్తూ తిట్టటమే కాకుండా వెంట తిరిగిన వట్టిదుంకొని అరికారి లేదు.

(వి. వి.)

బెంగాలీ విద్యార్థులు గౌహతి పయనం

తిరిగి తమ పాఠశాలల్లో చేరేందుకు

కలకత్తా, ఏప్రిల్ 5

తమ చదువును కొనసాగించడానికి బెంగాలీ మాట్లాడే విద్యార్థుల రెండవబృందం నేడు గౌహతికి బయలుదేరి వెళ్ళింది. ఈ బృందంలో 85 మంది విద్యార్థులున్నారు. ఇటీవల భాషా ఆందోళన వల్ల వీరి చదువులకు అంతరాయం కలిగింది.

విమాన ప్రమాదంలో గాయపడిన వాళ్ళకు నష్ట పరిహారం పెంపు

ప్రభుత్వం ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

దేశంలో ఒక చోటనుండి ఇంకొక చోటికి ప్రయాణంచేస్తూ, విమాన ప్రమాదంలో గాయపడి, తన తన వృత్తికి దూరమైపోయి, శాశ్వత వైకల్యం పొందిన ప్రయాణీకులకు కిచ్చే నష్ట పరిహారం రు. 42 వేలనుండి రు. 1 లక్షకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

12 ఎళ్ళలోపల ఉన్న పిల్లల విషయంలో ఈ నష్టపరిహారం రు. 21 వేల నుండి రు. 50 వేలకు పెంచడం జరిగింది.

ఈ పెరుగుదల ఏప్రిల్ 1 నుండి అమలుకు వచ్చింది. మరణించినవారికిచ్చే నష్ట పరిహారాన్ని రు. 1 లక్షకు పెంచడం జరిగింది.

జాత్యాధిక్యంగా వర్గీకరించబడి అశక్తులైన వారి విషయంలోకూడా నష్టపరిహారం రోజుకు రు. 40 ల నుండి రు. 100 లకు పెంచబడింది. రు. 20 వేలుకాపీ, రోజుకు రు. 60 చొప్పున లెక్కగట్టిగానీ, ఏది తక్కువైతే ఆ మొత్తం యిస్తారు. పూర్వం ఈ మొత్తం రు. 8 వేల వుండేది.

రాష్ట్ర విద్యుత్‌బోర్డు నిర్ణయంపై ఆందోళన

విజయవాడ, ఏప్రిల్ 5

గత అక్టోబరు మాసంలో చెల్లించిన మొత్తం ప్రాతిపదికపై నవంబరు, డిసెంబరు, జనవరి మాసాలకు విద్యుత్ బిల్లులను సవరించాలని రాష్ట్ర విద్యుత్‌బోర్డు తీసుకున్న నిర్ణయంపట్ల ఆంధ్ర గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కార కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు నేడిక్కడ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యుత్ బోర్డు తన ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అక్టోబరు బిల్లు ప్రాతిపదికపై నవంబరు బిల్లును మాత్రమే సవరించాలని అనుకోవడం సూచించారు.

సోవియట్ - చైనా సంబంధాలు

కొసిగిన వివరణ

స్టాక్‌హోం, ఏప్రిల్ 5

చైనాలో పర్యటించిన మెదటి పరిచయ కొనేందుకు సోవియట్ యూనియన్ తాను చేయగలిగినంతా చేస్తున్నదని సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన నేడిక్కడ తెలియ జేశారు.

ప్రస్తుతం ఉభయ దేశాలమధ్యనున్న పరిస్థితులకు సోవియట్‌యూనియన్ కారణం కాదని చెప్పారు.

రాజకీయ సంబంధాలు సాధారణ పరచుకొనే విషయంపై ఉభయ దేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయనీ, అయితే ఇరువురకు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడం లేదని పత్రికా విలేకరులతో అన్నారు.

సోవియట్ యూనియన్‌నుండి "దూరప్రయాణ ప్రమాదం వుందనీ" చైనా చేస్తున్న ఆరోపణలు అయిత కల్పనలని చెప్పారు.

ప్రస్తుతం చైనా ఎదుర్కొంటున్న ఆంతరంగిక సమస్యలవల్లనే ఆ దేశ నాయకులు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు.

సంబంధాలను మెరుగుపరచుకొనేందుకు సోవియట్ యూనియన్ తన కృషిని కొనసాగిస్తుందని కొసిగిన్ పునరుద్ఘాటించారు.

వియత్నాం శాంతి ఒప్పందం

వియత్నాం శాంతి ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు గౌరవించవలసిన ఆవశ్యకతను వ్యక్తం చేశారు.

హనోయ్‌లోని యూరప్‌లో పైనికులు తగ్గించుపై వియత్నాంలో జరుగుతున్న తప్పులలో అనుకున్నంత పురోగతి సాధించ జరగకపోయినప్పటికీ నల్లో జాన్‌లో యూరప్ భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి అవకాశాలు గలవని సోవియట్ ప్రభుత్వం భావిస్తున్నదని కొసిగిన్ అన్నారు.

ఆహ్వానం

శ్రీపూర్ణా మూవీస్ వారి

శ్రీ

చిత్రంలో

తల్లిగా, మూతురుగా

నటించిన

కుమారి

చంద్రకళ

ఈ రోజు

సాయంత్రం 5 గం॥లకు

విజయవాడ గాంధీనగరం

ఆంధ్ర ఫిలింఛాంబర్

భవనంలో

మహిళలను

కలుసుకుంటోంది!

స్త్రీలకు

మాత్రమే

ప్రవేశం!

ఇట్లు,

శ్రీ పూర్ణామూవీస్

శ్రీ పిలింస్

ఆహారవస్తువుల అక్రమరవాణా

—ఏలూరులో పట్టివేత

ఏలూరు, ఏప్రిల్ 5

మార్చి నెల 31 వ తేదీన కార్మిక సంఘాల కార్యదర్శి శ్రీ ఎ.వేణుశ్వరరావుకు చెందినట్లు చెప్పబడుతున్న ఆహారవస్తువుల అక్రమరవాణా చేయబడుతుండగా కార్మిక నాయకులు శ్రీ వానపల్లి ఆదినారాయణ నాయకత్వాన కొంతమంది జనంబీరు పట్టుకొని రహస్యదారులకు అప్పగించారు. గోడౌన్ పాడ్ లారీ ఆఫీసర్‌తో ఆయనకు సంబంధించిన మొత్తం 33 బస్తాలు పండదారా, 48 బస్తాలు పైదా, 4½ బస్తాల రవ్వ, అరు 11 బస్తాలు తహసీల్దారుకు పట్టుబడ్డాయి. వీటి విలువ దాదాపు రు. 25,000 అంబుంటాయి అందనా వెయబడుతున్నది. ఈయన లైసెన్స్ లేకుండా వ్యాపారం నాగిస్తున్నారు.

పాక్ ప్రతిపక్షాల సమావేశం

భుట్టో ప్రతిపాదనల పరిశీలనకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భుట్టో విన్న ఆమోదించిన సమావేశం పరిశీలనకు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ కార్యాచరణ కమిటీ నేడు సమావేశమవుతున్నది.

రాజ్యాంగంలోని కొన్ని అర్టికల్స్‌పై రాయితీలు కల్పించడానికి భుట్టో సంసిద్ధత వ్యక్తం చేశారు.

ఈ రాయితీలపై ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను తెలుపవలసివున్నది.

భుట్టో బెదిరింపు

ప్రతిపక్ష సభ్యులు జాతీయ అసెంబ్లీకి హాజరవటంపై యీ రాయితీలు ఆధారపడి వుంటాయని భుట్టో పేర్కొన్నారు.

రెండు రోజులలోగా జాతీయ అసెంబ్లీకి ప్రతిపక్ష సభ్యులు హాజరు గాకపోతే రాజ్యాంగాన్ని తమ పార్టీ అమోదిస్తుందన్నారు.

ప్రధానమంత్రి అదికారాలను తగ్గించాలని, రాజ్యాంగం అమోదించబడిన తర్వాత ఆరునెలలలో సార్వత్రిక ఎన్నికలు జరపాలని, అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

అత్యవసర పరిస్థితిని రద్దు చేయటానికి సార్వత్రిక ఎన్నికలు జరపటానికి భుట్టో వ్యతిరేకించారు.

నిరసనదినంగా ఏప్రిల్ 7

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

వేతనసవరణ నిపాదనల్లో అసంతృప్తిని తెలియజేయటానికై ఏప్రిల్ 7 న దినవ దినంగా పాటించాలని టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (క్లాసు 3) పిలుపు యిచ్చింది.

శ్రీ ఎ. వి. శర్మ విజ్ఞప్తి

వేతనసంబంధ నిపాదనలపై నిర్ణయాలు తీసుకొనేముందు కార్మిక ప్రతినిధులతో చర్చలు జరపాలని రైల్వేమెన్ సెకనల్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. శర్మ నేడిక్కడి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ తమ మొండివైఖరి కొనసాగిస్తుందేమో!

బంగ్లాదేశ్ ఉనికిని గుర్తించడానికి అది విముఖత చూపిస్తుందేమో! యుద్ధఖైదీల విడుదల సమస్య పరిష్కారంలో ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

బర్మా పర్యటనపై

బర్మా - భారత్ మధ్య మంచి ఇరుగు పొరుగు సంబంధాలు ఉన్నాయనీ, భారతదేశంలో ఇప్పుడు హింసా వాతావరణ చేయడం లేదనీ ఆయన వివరించారు.

భారత్ - బర్మాల మధ్య ఎలాంటి వివాదాలు, సమస్యలు లేవని అని ఆయన స్పష్టీకరించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ వెంట మరికొంతమంది అధికారులుకూడా ఉన్నారు.

భాషా సమస్యకు పరిష్కారం

పంజాబ్ అస్సాంలో పర్యటించే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

అస్సాం భాషా సమస్యకు సామరస్య పూర్వక పరిష్కారాన్ని కనుగొనేందుకు గాను అస్సాం నాయకులతో చర్చలు జరిపేందుకుగాను కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ 15 రోజులలో అస్సాంలో పర్యటించనున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భరత్‌కుమార్ పుక్కాన్‌తో సహా ఎలుపుడు రాష్ట్ర నాయకులతో శ్రీ పంత్ నేడు చర్చలు జరిపారు.

శ్రీ పంత్ తన పర్యటన ఏప్రిల్ 19 వ తేదీ నుండి కొనసాగిస్తారని తెలుస్తున్నది. నేడు అస్సాం ముఖ్యమంత్రితో చర్చలు జరిపే ముందుగా ముగుసు కడార్ కాంగ్రెస్ నాయకులతో శ్రీ పంత్ చర్చలు జరిపారు.

భాషా సమస్యపై కడార్‌లోని వివిధ కాంగ్రెస్ గ్రూపులవారితో చర్చలు జరుపవలసినదిగా వీరు శ్రీ పంత్‌ను కోరినట్లు తెలుస్తోంది.

ఇదే విధంగా, జనవరి సమావేశాలు జరిపిన ఇంతవి 8 మంది అస్సాం కాంగ్రెస్‌లెజిస్లేచర్ సభ్యులు నేడు ఢిల్లీ చేరుకున్నారు.

గుర్తుంచుకోండి. మంచి వస్తువుల తర వెక్కువ.

Edison

ఎలక్ట్రికల్ అప్లయన్సెస్

తీపకాలం నమ్మకంగా

పని చేయునది.

SOLAR ELECTRIC TRADING CO.

రిజనంటివేటు: ఆనంద్ ఏజెన్సీస్,

డి. 1/23 పట్టాభిపురం, గుంటూరు

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, ముదినేపల్లి గ్రామపంచాయతీ యేరియాలో యీ దిగువ సదవహరించిన అర్టికల్సు సప్లయి చేయుటకు తేది. 20—4—73 తేదీ సాయంత్రం 4 గంటలవరకు యీ దిగువ సంతకం చేసినవారివేగాని లేక వారి అనుమతి పొందినవారివేగాని సీలు పెండర్లు తీసుకొనబడును. మరియు అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు దాఖలైన పెండర్లు అప్పటికి హాజరుకలిగున్న పెండరుదార్ల సమక్షంలో తెరువబడును. దరావతులు చెల్లించని పెండరు పరిశీలింపబడవు. పెండరుకు సంబంధించిన షరతులు యితర వివరములు పంచాయతీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	చెల్లించవలసిన దరావతు
1)	పంచాయతీకి కావలసిన పేషరీ సామాన్లు సప్లయి చేయుట.	రూ 20—00
2)	G. E. కంపెనీవి 40 W x 250 V స్ట్రాంగ్ లైటు బల్బులు 150 మరియు 4' పొడవు గల ట్యూబ్ లైటు 50 సప్లయి చేయుట.	రూ. 50—00

(సం.) యమ్. రామకోటయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

ముదినేపల్లి పంచాయతీ.

బెంగాలీ భాషా ఉద్యమం

ఈనాడే బాబూ నీ పుట్టినరోజు, ఈయింటికే కాత్తపెలుగు వచ్చినరోజు

అస్సాం సమస్యకు పరిష్కారం

పంజాబ్ అస్సాంలో పర్యటించే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

అస్సాం భాషా సమస్యకు సామరస్య పూర్వక పరిష్కారాన్ని కనుగొనేందుకు గాను అస్సాం నాయకులతో చర్చలు జరిపేందుకుగాను కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ 15 రోజులలో అస్సాంలో పర్యటించనున్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భరత్‌కుమార్ పుక్కాన్‌తో సహా ఎలుపుడు రాష్ట్ర నాయకులతో శ్రీ పంత్ నేడు చర్చలు జరిపారు.

శ్రీ పంత్ తన పర్యటన ఏప్రిల్ 19 వ తేదీ నుండి కొనసాగిస్తారని తెలుస్తున్నది. నేడు అస్సాం ముఖ్యమంత్రితో చర్చలు జరిపే ముందుగా ముగుసు కడార్ కాంగ్రెస్ నాయకులతో శ్రీ పంత్ చర్చలు జరిపారు

భాషా సమస్యపై కడార్‌లోని వివిధ కాంగ్రెస్ గ్రూపులవారితో చర్చలు జరుపవలసినదిగా వీరు శ్రీ పంత్‌ను కోరినట్లు తెలుస్తోంది.

ఇదే విధంగా, జనవరి సమావేశాలు జరిపిన ఇంతవి 8 మంది అస్సాం కాంగ్రెస్‌లెజిస్లేచర్ సభ్యులు నేడు ఢిల్లీ చేరుకున్నారు.

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: కె. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామమూర్తి, ముద్రణ: స్వతంత్ర అర్టు ప్రింటర్స్, విజయవాడ - 520014. R. No. 1138/57